జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన
నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?
మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్... రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది
వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 5 సంచిక 219 | హైదరాబాద్, మే 31 మంగళవారం 2022 | 8 పేజీలు | వెల : 5.00

## సివిల్స్‌లో మెరిసిన తెలుగు తేజాలు



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి : సివిల్స్ 2021 ఫలితాల్లో తెలుగు అభ్యర్థులు మెరిశారు. దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ఈ పోటీ పరీక్షలో సత్తా చాటారు. సివిల్స్ కు ఎంపికైన తెలుగు అభ్యర్థుల జాబితాను చూస్తే.. యశ్వంత్ కుమార్ రెడ్డి 15వ ర్యాంక్, పూసపాటి సాహిత్య 24వ ర్యాంక్, మంత్రి మౌర్య భరద్వాజ్ 28వ ర్యాంక్ సాధించారు. కె.కిరణ్మయి 56వ ర్యాంక్, శ్రీపూజ 62వ ర్యాంక్, గడ్డం సుధీర్ కుమార్ రెడ్డి 69వ ర్యాంకు, ఆకునూరి నరేశ్ 117వ ర్యాంకు, అరుగుల స్నేహ 136వ ర్యాంకు, బి చైతన్య రెడ్డి 161వ ర్యాంకు, ఎస్.కమలేశ్వర్ రావు 297వ ర్యాంకు, విద్యామరి శ్రీధర్ 336వ ర్యాంకు, దిబ్బడ ఎస్వీ అశోక్ 350వ ర్యాంకు, శరత్ నాయక్ 374వ ర్యాంక్, నల్లమోతు బాలకృష్ణ 420వ ర్యాంకు, ఉప్పులూరి చైతన్య 470వ ర్యాంకు, మన్యాల అనిరుధ్ 564వ ర్యాంకు, బిడ్డి అఖిల్ 566వ ర్యాంకు, రంజిత్‌కుమార్ 574వ ర్యాంకు, పాండు విల్సన్ 602వ ర్యాంకు, బాణావత్ అరవింద్ 623వ ర్యాంకు, బచ్చు స్మరణ్ రాజ్ 676వ ర్యాంకు ను కైవసం చేసుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాసింపల్లె కు చెందిన ఆకునూరి నరేష్ కు సివిల్స్ లో ఆలిండియా 117 వ ర్యాంక్ వచ్చింది. వరంగల్ జిల్లా కు చెందిన బొక్క చైతన్య రెడ్డికి 161 వ ర్యాంకు వచ్చింది. ఈమె తండ్రి బి.స జీవ రెడ్డి గతంలో వరంగల్ డీసీఓగా పని చేశారు. ప్రస్తుతం సాగునీటి శాఖ లో అసిస్టెంట్ ఇంజనీరుగా చైతన్యరెడ్డి పనిచేస్తున్నారు. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన శరత్ నాయక్ కు సివిల్స్ లో 374 వ ర్యాంకు వచ్చింది. తండ్రి భాష్య నాయక్ వ్యవసాయం చేస్తుండగా తల్లి యమున మినీ అంగన్వాడీ కార్యకర్త గా సేవలందిస్తున్నారు.

## పీఎం రైతు సమ్మాన్ నిధుల విడుదల..

### రైతుల ఖాతాలలోకి రూ. 21 వేల కోట్లు



న్యూఢిల్లి : ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధి 11వ విడత సొమ్మును ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం నాడు సిమ్లాలో విడుదల చేస్తారని అధికార వర్గాలు తెలియజేశాయి. దాదాపు పది కోట్ల మంది రైతుల ఖాతాలలోకి నేరుగా రూ. 21,000 కోట్లను జమచేయనున్నట్లు తెలిపారు. ఆజాదీకా అమృత మహోత్సవ్ సందర్భంగా నిర్వహిస్తున్న గరీబ్ కల్యాణ్ సమ్మేళనంలో ఈ మొత్తాన్ని విడుదల చేస్తారని చెప్పారు. తొమ్మిది కేంద్ర మంత్రిత్వ శాఖలకు చెందిన 16 పథకాల లబ్ధిదారులతో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్లో నేరుగా ముచ్చటిస్తారని విద్యుత్ మంత్రిత్వ శాఖ వర్గాలు తెలియజేశాయి. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, పోషన్ అభియాన్, జల్ జీవన్ మిషన్, అమృత్, ప్రధాన మంత్రి స్వానిధి యోజన వంటి పథకాల లబ్ధిదారులతో మోడీ మాట్లాడుతారు.లబ్ధిదారుల జీవితాలను ఈ పథకాల ఏ మేరకు ప్రభావితం చేశాయో వారినే అడిగి ప్రధాని తెలుసుకుంటారు. ఇందుకోసం వివిధ రాష్ట్రాల రాజధానులను, జిల్లా ప్రధాన కేంద్రాలను, కృషి విజ్ఞాన్ కేంద్రాలను అనుసంధానం చేయనున్నారు. దేశంలో ఇలాంటి ప్రోగ్రామ్‌ను ఇంత పెద్ద ఎత్తున నిర్వహించడం ఇదే తొలిసారి. ప్రధాని కిసాన్ పథకం కింద ఏటా ఆరు వేల రూపాయలను అర్హులైన రైతులకు అందజేస్తారు. ఈ మొత్తాన్ని రెండు వేల రూపాయల చొప్పున మూడు విడతలుగా అందజేస్తారు. జనవరి ఒకటవ తేదీన మోడీ 10 విడత కింద రైతుల ఖాతాలలో రెండు వేల వంతున విడుదల చేశారు. అప్పట్లో దాదాపు 20 వేల కోట్లు విడుదలయ్యాయి.



## పుతిన్ మూడేళ్లకు మించి బతకడం కష్టమే ?

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆరోగ్యానికి సంబంధించి బ్రిటన్ కు చెందిన మీడియా సంస్థ 'ఇండిపెండెంట్'సంచలన కథనాన్ని ప్రచురించింది. 'పుతిన్ కు ఉన్న క్యాన్సర్ వ్యాధి బాగా ముదిరిపోయింది. మహా అయితే.. మరో మూడేళ్లకు మించి ఆయన బతకడం కష్టమే' అని కథనంలో పేర్కొంది. 69 ఏళ్ల వయసుకు చేరిన పుతిన్ కంటిచూపు కూడా క్రమంగా మందగిస్తోందని తెలిపింది. వైద్యులు ఈవిషయాన్ని పుతిన్ కు కూడా చెప్పేశారని కథనంలో ప్రస్తావించింది. ప్రస్తుతం బ్రిటన్ లో తలదాచుకుంటున్న రష్యన్ ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ (ఎఫ్ఎస్బీ) మాజీ అధికారి బోరిస్ కార్పిచ్కోవ్ (మిగతా 2లో..)

## ట్రిబ్యునల్ తీర్పులకు లోబడే జలాశయాలు రూల్ కర్వ్..



హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి : ట్రిబ్యునల్ తీర్పులకు లోబడే శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల నుంచి ఆయా నెలల్లో నీటి విడుదల, నీటి మట్టాల నియంత్రణ (రూల్ కర్వ్) అంశాలపై కృష్ణా నదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) ఏర్పాటు చేసిన జలాశయాల పర్యవేక్షణా కమిటీ సమావేశం చర్చించింది. కృష్ణా నదీ యాజమాన్య బోర్డు జలాశయాల పర్యవేక్షణ కమిటీ రెండో సమావేశం హైదరాబాద్‌లోని జలసౌదలో సోమవారం జరిగింది. గత కేఆర్ఎంబీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ను ఏజెండాలో చేర్చి చర్చించారు. కేంద్ర జల సంఘం సంచాలకులు రిషి శ్రీవాస్తవ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రూల్ కర్వ్ అంశంపై సమావేశంలో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల రూలకర్వ్, జలవిద్యుదుత్పత్తి, వరద సమయంలో నీటి లెక్కింపు సహా సంబంధిత అంశాల విధివిధానాలపై చర్చించారు. జూన్ 1 నుంచి నీటి సంవత్సరం ప్రారంభమవుతున్న నేపథ్యంలో జలవిద్యుదుత్పత్తిపై జాతీయ సమగ్రత దృష్ట్యా రెండు రాష్ట్రాలకు ఆమోదయోగ్యంగా ఉండేలా రూల్ కర్వ్ ఉండనున్నట్లు బోర్డు సమావేశంలో తేల్చి చెప్పినట్లు సమాచారం. తాగు, సాగునీటి అవసరాలకు అనుగుణంగా జల విద్యుదుత్పత్తిపై నిర్ణయాలు తీసుకోవాలని ఏపీ కోరినట్లు సమాచారం. జాతీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని రెండు రాష్ట్రాలకు అనుకూలంగా రూల్ కర్వ్ ఉండాలని సమావేశం నిర్ణయించింది. రూల్ కర్వ్ ముసాయిదాపై ఏపీ అధికారులు కొన్ని వివరణలు అడిగినట్లు తెలిసింది. జల విద్యుదుత్పత్తి, వరద సమయంలో నీటి లెక్కింపునకు సంబంధించి కూడా సమావేశంలో చర్చించారు. ముసాయిదా అభిప్రాయాలనుతెలంగాణకు పంపించి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటామని కమిటీ కన్వీనర్ పిళ్లై చెప్పినట్లు సమాచారం. జూన్ మొదటి వారంలో కమిటీ మరోమారు సమావేశం కానుంది. ఆ సమావేశంలో రూల్ కర్వ్, జల విద్యుదుత్పత్తి, నీటి విడుదల ఈ మూడు అంశాలపై నివేదికను కేఆర్ఎంబీ, కేంద్ర జలశక్తిశాఖకు సమర్పించనున్నట్లు బోర్డు అధికారులు సమావేశానికి తెలిపారు.

**మరోసారి తెలంగాణ అధికారుల గైర్హాజరు..**

సమావేశానికి తెలంగాణ అధికారులు మరోసారి గైర్హాజరయ్యారు. వర్షాకాలం సమీపించిన నేపథ్యంలో ప్రీమాన్‌సూన్ ప్రణాళిక కార్యక్రమంలో నిమగ్నమైనందున సమావేశానికి రాలేకపోతున్నామని తెలంగాణ నీటిపారుదల శాఖ స్పష్టం చేసింది. ఈ విషయమై ఈఎన్సీ మురళీధర్ కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు లేఖ రాశారు. రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు మొదటి సమావేశంలోనూ తెలంగాణ నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొనలేదు. జూన్ 15 తర్వాత నిర్వహించే రివర్ మేనేజ్‌మెటంట్ బోర్డు సమావేశాలకు హాజరవుతామని తెలంగాణ కేఆర్ఎంబీకి స్పష్టం చేసింది. ఏపీ నుంచి ఆ రాష్ట్ర ఈఎన్సీ నారాయణరెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు

## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి..

### ఆస్ట్రేలియా ప్రభుత్వాన్ని, కంపెనీలను కోరిన కేటీఆర్..



హైదరాబాద్,ప్రజాపాలన ప్రతినిధి :: తెలంగాణ 14 రంగాల్లో పెట్టుబడులకు అనుకూలంగా ఉందని, సోదర రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అత్యధిక సముద్ర తీర ప్రాంతం కలిగి ఉండి ఎవరికుండే బలాబలాలు వారికున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో పెట్టుబడులకు ఆస్ట్రేలియా కంపెనీలను సాదరంగాఆహ్వానిస్తున్నామని తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో అప్‌డేట్ టు ఇండియా ఎకనమిక్ స్ట్రాటజీ–2035 అనే అంశంపై ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్ ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. జూన్ 28న ప్రపంచంలోనే అతిపెద్ద స్టార్టప్ ఇంక్యుబేటర్ టీ హబ్ నుప్రారంభిస్తున్నామన్నారు. ఆవిష్కరణల్లోనూ ఆస్ట్రేలియా వారిని భాగస్వాములవాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే ప్రతిష్టాత్మక అతిపెద్ద లైఫ్‌సైన్సెస్ యూనివర్సిటీని ఏర్పాటు చేసే ప్రయత్నాలు చేస్తున్నామని, ఇందుకు సంబంధించి ఆస్ట్రేలియా వారి సహకారం ఆశిస్తున్నామన్నారు. ' హైదరాబాద్‌ను పెట్టుబడులకు అనుకూల నగరంగా గుర్తించినందుకు ధన్యవాదాలు. ప్రతిష్టాత్మక సంస్థ మెర్సర్ హైదరాబాద్ నివాసయోగ్యమైన నగరమని 2015 నుంచి వరుసగా పేర్కొంది.యూఎస్ కాన్సులేట్ హైదరాబాద్‌లోనే ప్రపంచంలో అత్యధిక వీసాలు ఇస్తోంది. ఆస్ట్రేలియా కాన్సులేట్ జనరల్(సీజీ) కార్యాలయాన్ని హైదరాబాద్‌లోనూ ఏర్పాటు చేయండి. భారత్‌లో పెట్టుబడులుపెట్టాలనుకుంటే తెలంగాణ గేట్‌వేలాంటిది. (మిగతా 2లో..)

## ఢిల్లీ ఆరోగ్యమంత్రి సత్యేంద్ర జైన్ అరెస్ట్



ఢిల్లీ: ఢిల్లీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యేంద్ర జైన్ అరెస్ట్ అయ్యారు. హవాలా లావాదేవీలకు సంబంధించి ఈడీ ఆయనను అరెస్ట్ చేసింది. కోల్ కత్తాకు చెందిన ఓ కంపెనీకి సత్యేంద్ర జైన్ అక్రమంగా డబ్బులు ట్రాన్స్ ఫర్ చేసినట్లు ఈడీ నిర్ధారించింది. ఈ కేసులో సత్యేంద్ర జైన్, ఆయన బంధువులకు సంబంధాలున్నాయని భావిస్తున్న కంపెనీలకు చెందిన 4.81కోట్ల విలువైన స్థిరాస్తులను ఈడీ గత ఏప్రిల్ లోనే జప్తు చేసింది. సత్యేంద్రజైన్ పై 2017లో నమోదైన కేసు ఆధారంగా ఈడీ దర్యాప్తు చేస్తోంది. కాగా సత్యేంద్ర జైన్ ను రాబోయే కొద్ది రోజుల్లో ఈడీ అరెస్ట్ చేస్తుందని జనవరిలో కేజ్రీవాల్ చెప్పారు. పంజాబ్ ఎన్నికల ముందు ఆయన చెప్పిన ఈ మాటలు ఇవాళ నిజమయ్యాయి. అయితే కేంద్రం అక్రమంగా అరెస్ట్ చేసినంత మాత్రాన అబద్ధాలు నిజమైపోవని ఆయన వ్యాఖ్యానించారు. ఇక సత్యేంద్ర జైన్ కూడా అరెస్ట్ అవడానికి సిద్ధంగా ఉన్నట్లు అప్పట్లో ప్రకటించారు.

## పల్లెప్రగతి బిల్లులు చెల్లించాలని సర్పంచుల డిమాండ్



హైదరాబాద్, ప్రజా పాలన ప్రతినిధి :చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు రాకపోవడంతో చాలా చోట్ల సర్పంచులు రాష్ట్ర ప్రభుత్వంపై తమ నిరసన వ్యక్తం చేస్తున్నారు. తాజాగా మెదక్ జిల్లా నర్సాపూర్ మండలానికి చెందిన సర్పంచ్ లు తమ ఆవేదన వెళ్లగక్కారు. నాలుగో విడత పల్లెప్రగతి పెండింగ్ బిల్లులు మొత్తం చెల్లిస్తేనే ఐదో విడత పల్లెప్రగతిలో పాల్గొంటామని స్పష్టం చేశారు. ఐదో విడత పల్లెప్రగతిపై ఎంపీడీవో ఆఫీసులో జరిగిన సమావేశంలో తమ ఆవేదనను సర్పంచులు వెళ్లగక్కారు. అప్పులు చేసి నాలుగో విడత పల్లెప్రగతి పనులు చేయించామని సర్పంచుల ఫోరం అధ్యక్షుడు జీవన్ రెడ్డి చెప్పారు. లక్షలాది రూపాయల బిల్లులు ఇంకా పెండింగ్ లోనే ఉన్నాయని, చాలామంది సర్పంచులు అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నారని వాపోయారు. అధికారులు ఉన్నతాధికారులతో మాట్లాడి పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని కోరారు.

## ఏపీ తడబాటు, తెలంగాణ ముఖం చాటు..

### ఆమ్దానీ కంటే ఖర్చెక్కువ, లెక్కలు చెప్పాలన్న కాగ్..



అమరావతి, : వార్షికాంత లెక్కలపై ఆర్థిక శాఖాధికారులు తర్జన భర్జన పడుతున్నట్లు సమాచారం. మార్చి నెల లెక్కలను సమర్పించడంలో ఏపీ తడబాటు ధోరణి వ్యక్తం చేస్తోండగా, చేసిన రుణాలు, ఇచ్చిన గ్యారెంటీలు అందించడంలో తెలంగాణ ముఖం చాటేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ రెండు రాష్ట్రాల తీరుపై ఇప్పటికే అనేక లేఖలు రాసిన కాగ్, తాజాగా మరో లేఖ కూడా రాసినట్లు సమాచారం. అయితే ఇప్పటివరకు ఆర్థికశాఖ అధికారులు మాత్రం అందించాల్సిన లెక్కల వివరాలను ఖరారు చేయనట్లు తెలుస్తోంది. సాధారణంగా ప్రతినెలా ఆర్థికశాఖ అధికారులు తమ రాష్ట్రాల ఆర్థిక లావాదేవీలను అకౌంటెంట్ జనరల్ కార్యాలయానికి సమర్పించాల్సి ఉంటుంది. రాష్ట్రానికి సంభందించి ఫిబ్రవరి నెల (మిగతా 2లో..)



## పల్లె ప్రగతి కార్యక్రమం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి :తాండూర్ బషీరాబాద్ మండలం లో జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి పల్లె ప్రగతి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ నియోజకవర్గానికి 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఆమె అన్నారు కుడి చేతికి ఏమన్నా అయితే ఎడమ చేతికి ఏమి తెలియదు ఏమైనా సమస్యలు ఉంటే తమకు కొన్ని సమస్యలు చెప్పి పరిష్కరించుకోవాలని తెలిపారు బషీరాబాద్ మండల అధ్యక్షురాలు కరుణ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో జడ్పీ చైర్మన్ టిఆర్ఎస్ పార్టీ ముందంజలో ఉందని చెప్పారు అనేక సమస్యలు పరిష్కారం అయ్యాయని తెలిపారు బషీరాబాద్ జెడ్పిటిసి శ్రీనివాసురెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం టిఆర్ఎస్ పార్టీ ఎన్నో విధాలుగా అభివృద్ధి పనులకు ఎన్నడు వెనుక చేయలేదని రైతుబంధు కల్యాణలక్ష్మి రైతుబంధు తదితర కార్యక్రమాలు ప్రవేశపెట్టి ప్రజా అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా సి ఈ ఓ మండల అభివృద్ధి అధికారి రమేష్ శాఖల సంఘం అధ్యక్షులు వెంకటరామిరెడ్డి గ్రామ సర్పంచ్ నర్సిరెడ్డి ఉపసర్పంచ్ శంతు తదితరులు పాల్గొన్నారు దమర్ చెడ్ కార్యక్రమంలో ప్రశాంతంగా సమావేశం జరిగింది అనంతరం పర్వత్ పల్లి గ్రామం లో జరిగిన సమావేశాన్ని జరగనీయకుండా గ్రామంలోని ఎమ్మెల్యే వర్గం వారు ప్రజాసమస్యలు జరగకుండా అడ్డంకులు సృష్టించారు గ్రామంలో పెద్ద గొడవ జరిగింది ఈ రెండు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది శఎస్ఐ విద్య చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు గ్రామంలో ఏదో జరుగుతుంది అని భయంతో ప్రజలు ఆసక్తిగా చూశారు.

### పార్స్ పీలేరు మండలము ఆర్టీసీ ఉద్యోగ విభాగానికి అధ్యక్షులుగా వల్లి పాకు వెంకటరమణ



మే 30 ప్రజాపాలన ప్రతినిధి : పూలే అంబేడ్కర్ రాజ్యాధికారి సమితి (పార్స్) పీలేరు మండలము ఆర్టీసీ ఉద్యోగ విభాగాని కి అధ్యక్షులు గా వల్లి పాకు వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు పీలేరు అధ్యక్షులు బిసి రెడ్డప్ప, పీలేరు ఆర్టీసీ ఉద్యోగ విభాగం వల్లి పాకు వెంకటరమణ ని అధ్యక్షులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మీరు మీ పరిధిలొ రాజకీయ అవగాహన ఉన్న ముఖ్య నాయకులతో కమిటీలను నియమించడంతో పాటు బహుజన వాదాన్ని బలపరిచే వివిధ రంగాలలో పని చేస్తున్న వారిని పార్స్ అనుబంధ సంఘాలుగా మీ పరిధిలొ నియమించి, రెండు విభాగాల మధ్య సమన్వయ పరిచి వారందరి సహకారంతో బహుజన రాజ్యాధికారాన్ని సాధించాలని ఈ సంధర్భంగా ఆయన పేర్కొన్నారు. వెంకటరమణ గారి నియామకం పట్ల పలువురు బహుజనులు వారికి శుభాకాంక్షలు తెలియజేస్తు,అభినందిస్తూ హర్షం వ్యక్తం చేసారు.

### పుతిన్ మూడేళ్లకు మించి బతకడం కష్టమే ?

(మొదటి పేజీ తరువాయి)

ఈవిషయాన్ని వెల్లడించారని 'ఇండిపెండెంట్'స్పష్టం చేసింది. అయితే ఈ వార్తలను రష్యా విదేశాంగ శాఖ మంత్రి సెర్గీ లావ్రోవ్ ఖండించారు. పుతిన్ కు ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేవన్నారు. అంతగా సందేహం ఉంటే.. పుతిన్ ప్రసంగాల వీడియోలను చూడాలని సూచించారు. మరో బ్రిటన్ మీడియా సంస్థ 'ఎక్స్ ప్రెస్'కూడా గతంలో పుతిన్ ఆరోగ్యానికి సంబంధించి ఓ కథనాన్ని ప్రచురించింది. పొత్తి కడుపులోని కొన్ని స్రావాలను తొలగించేందుకు సంబంధించిన శస్త్రచికిత్సను పుతిన్ చేయించుకున్నారనేది ఆ కథనం సారాంశం. "పుతిన్ శరీర అవయవాలు చాలా బలహీనమయ్యాయి. వాటి పనితీరు ప్రస్తుతం అదుపులో లేదు"అంటూ బ్రిటన్ కు చెందిన 'మెట్రో' మీడియా వెబ్ సైట్ కూడా ఒక స్టోరీని ఇటీవల ప్రచురించింది.

### తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి..

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుబడులకు సంబంధించి అన్ని సదుపాయాలు కల్పించే బాధ్యత రాష్ట్రాలపైనే ఉంటుంది. టీఎస్ఐపాస్ ద్వారా సెల్ఫ్‌సర్టిఫికేషన్‌తో ఆన్‌లైన్‌లో పరిశ్రమలకు అనుమతులిచ్చే రాష్ట్రం కేవలం తెలంగాణ మాత్రమే. మిగిలిన రాష్ట్రాల్లో అనుమతులకు 3 నెలలదాకా సమయం పడుతుంది. టీఎస్ఐపాస్ ద్వారా రెండున్నర లక్షల కోట్ల పెట్టుబడులు రావడంతో పాటు 15 లక్షలకుపైగా ఉద్యోగాలు వచ్చాయి. ఒకసారి పెట్టుబడి పెట్టిన వారే తిరిగి పెట్టుబడులుపెడుతుండడమే తెలంగాణకు ప్రత్యేకత. తెలంగాణలో 90 లక్షల డోసుల వ్యాక్సిన్‌ను తయారు చేస్తున్నాం. దక్షిణ, ఉత్తరభారతదేశాలు కలిపే నగరం హైదరాబాద్. ఇక్కడ డేటాసైన్సెస్, లైఫ్‌సైన్సెస్‌తో కలుస్తాయి. వరంగల్‌లో ప్రారంభించిన టెక్స్‌టైల్ పార్కు ప్రపంచంలోనే పెద్దది. త్వరలోనే ప్రపంచంలోనే అతిపెద్ద ఫార్మా క్లస్టర్ ఫార్మాసిటీని త్వరలో ప్రారంభించబోతున్నాం. ఎలక్ట్రానిక్స్,ఎలక్ట్రిక్ వెహికిల్స్ రంగాల్లోనూ ప్రత్యేక దృష్టి పెడుతున్నాం. హెదరాబాద్ నగరాన్ని దేశంలోనే హబ్ అండ్ స్పోక్ లాగావాడుకోండి. ఈ కార్యక్రమంలో ఆస్ట్రేలియా, తెలంగాణ వ్యాపారవేత్తలు, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుండి 18వ తేదీ వరకు

# పల్లె ప్రగతి కార్యక్రమం: జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి




మంచిర్యాల బ్యూరో, మే 30, ప్రజాపాలన : గ్రామీణ స్థాయి నుండి అభివృద్ధి సాధించడంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి 5వ విడత కార్యక్రమాన్ని జిల్లాలో జూన్ 3 నుండి 18వ వరకు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ భారతి హొళికేరి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్లో 5వ విడత పల్లెప్రగతి కార్యక్రమం పై మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలే లేని గ్రామాలు తీర్చిదిద్దేందుకు పల్లెప్రగతి నిరంతరాయంగా 365 రోజులు చేపట్టవలసిన కార్యక్రమమని అన్నారు., వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలు, గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం వలన ఎలాంటి వ్యాధులు దరి చేరవని, ఆరోగ్యకరమైన వాతావరణం నెలకొంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు బాధ్యతతో మొక్కలు నాటి సంరక్షించడం వలన ఎలాంటి కాలుష్యం లేని స్వచ్ఛమైన వాయువు ద్వారా జీవవైవిద్యంలో ప్రజల ఆరోగ్య పరిస్థితులు మెరుగుపడతాయని అన్నారు. జిల్లాలో స్వచ్ఛభారత్ పథకం క్రింద 99.8 శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయ్యాయని, 2019లోనే బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత జిల్లాగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. గ్రామాలలో ప్రతి ఇంటికి వెళుతూ ఇంకుడు గుంతల ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ నిర్మించుకునేలా ప్రోత్సహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి నారాయణరావు, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారి శ్యామలాదేవి, ప్రత్యేక అధికారులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 3 నుంచి 30 వరకు

# 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమం



హైదరాబాద్: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం, బడీడు పిల్లలను గుర్తించి బడుల్లో చేర్పించడం, విద్యార్థుల నమోదు కోసం జూన్ 3 నుంచి 30 వరకు 'ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు విద్యాశాఖ మంత్రి నబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. జూన్ 3 నుంచి 10 వరకు ఎన్‌రోల్‌మెంట్‌డ్రైవ్‌ను ఉదయం 7 గంటల నుంచి 11 గంటల వరకు నిర్వహించనున్నామన్నారు. జూన్ 13 నుంచి బడులు పునః ప్రారంభమవుతాయని, ఈ సందర్భంగా పండుగ వాతావరణంలో బడులను తెరిచి, తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించి భరోసా కల్పించాలన్నారు. జూన్ 30 వరకు రోజుకొక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సోమవారం బషీర్‌బాగ్‌లోని కార్యాలయం నుంచి అన్ని జిల్లాల డీఈవోలతో బడిబాట కార్యక్రమంపై మంత్రి వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులను సైతం బడులకు ఆహ్వానించి 'మన ఊరు మన బడి' కార్యక్రమం, ఆంగ్ల మాధ్యమంపై వివరించాలని సూచించారు. 14 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేకంగా రోజుకొక కార్యక్రమాన్ని చేపట్టాలని చెప్పారు.

**'మన ఊరు మన బడి'తో మారనున్న రూపురేఖలు..**

మన ఊరు -మన బడి కార్యక్రమంతో రాష్ట్రంలోని సర్కారు బడుల రూపురేఖలు మారబోతున్నాయని, ప్రైవేట్, క్వానెంట్ స్కూళ్లకు ధీటుగా బడులను తీర్చిదిద్దనున్నామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. వచ్చే విద్యాసంవత్సరం నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతున్నం దున ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు భారీగా చేరే అవకాశముందన్నారు. ఉచిత పుస్తకాలు, యూనిఫారాలు, మధ్యాహ్న భోజనం, నాణ్యమైన విద్య, గతంలో సాధించిన ప్రగతిని విద్యార్థులకు వివరించి పిల్లలను ఆకట్టుకునే ప్రయత్నం చేయాలన్నారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్‌వాడీ టీచర్లతో మాట్లాడి, పిల్లలంతా సర్కారు బడులకు వచ్చే విధంగా చూడాలన్నారు. కొత్తవారిని చేర్పించేందుకు స్వాగత ఏర్పాట్లు చేయాలని, మొత్తంగా బడుల్లో నూతన వాతావరణం ఉండేలా చూడాలన్నారు. సర్పంచుల నుంచి మొదలుకుని మంత్రుల వరకు అందర్ని బడిబాట కార్యక్రమంలో భాగస్వామ్యం చేయాలన్నారు.

**ఎస్సెస్సీ పూర్తయిన వారికి కెరీర్ గైడెన్స్..**

పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు ప్రత్యేకంగా ఒక రోజు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో ఎలాంటి కోర్సులు చదివితే ఎలాంటి అవకాశాలుంటాయి? స్కాలర్‌షిప్‌లు లభిస్తాయా? అన్న అంశాలపై అవగాహన కల్పిస్తామన్నారు. విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ శ్రీదేవసేన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

# ఏపీ తడబాటు, తెలంగాణ ముఖం చాటు..

(మొదటి పేజీ తరువాయి)

వరకు నెలవారీ వివరాలు ఇచ్చినప్పటికీ, మార్చి లెక్కలు మాత్రం ఇప్పటివరకు ఇవ్వకపోవడం వెనుక గణాంకాలను సిద్ధం చేయకపోవడమేనని అధికారులు అంటున్నారు. ఎజి కార్యాలయం, రిజర్వ్‌బ్యాంకు, కాగ్ అడిగిన ప్రశ్నలకు జవాబులు లేకపోవడం వల్లే ఈ సమస్య తలెత్తుతోందని వారంటున్నారు. ప్రతినెలా ఎజి కార్యాలయం సొంత లెక్కలు సిద్ధం చేసి, వాటిని ఆర్థికశాఖకు పంపిస్తుంది. ఆ లెక్కలకు, ఆర్థికశాఖ వద్ద ఉన్న లెక్కలకు భారీగా తేడా ఉన్నట్లు తెలుస్తోంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో అకౌంటెంట్ జనరల్ కార్యాలయం తేల్చిన లెక్కల్లో రాష్ట్రానికి వచ్చిన సొంత ఆదాయం కన్నా చేసిన వ్యయం భారీగా ఉన్నట్లు గుర్తించారు. ఈ లోటు ఏకంగా రూ. 1,15,949 కోట్లకు చేరుకోవడం విశేషం. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ. 1,04,383 కోట్లు లోటుగా తేలితే%ా% ఈ ఏడాది రూ.లక్షా 15 వేల కోట్ల వరకు లోటు ఉన్నట్లు తేలింది.ఇదే సమయంలో బహిరంగ మార్కెట్ రుణాలు, సంస్థలకు ఇచ్చిన గ్యారెంటీల ద్వారా తీసుకున్న రుణాలు కలిపి భారీగా తేలినట్లు అధికారులు చెబుతున్నారు. అయితే గ్యారెంటీల ద్వారా తెచ్చుకున్న రుణాలపై ఆర్థికశాఖ లెక్కలు చెప్పడం లేదని కేంద్రం, రిజర్వ్‌బ్యాంకు కూడా ఆరోపణలు చేయడం తెలిసిందే. అందుకే మార్చి లెక్కలపై ఇంకా ఆర్థికశాఖ తాత్సార ధోరణి అవలంభిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే అంశంపై తాజాగా ఎజి కార్యాలయం నుంచి మరోసారి ఆర్థికశాఖకు లేఖ వచ్చినట్లు సమాచారం. తెలంగాణ రాష్ట్రం కూడా కొన్ని లెక్కలను ఇప్పటికీ సమర్పించలేదని తెలిసింది. ప్రధానంగా ఎపిలో ఉన్నట్లుగానే తెలంగాణలో కూడా ప్రభుత్వ రంగ సంస్థలకు గ్యారెంటీలు ఇచ్చి భారీగా రుణ సమీకరణ చేసినట్లు అక్కడి అధికారుల ద్వారా తెలిసింది. అందుకే ఆ వివరాలను కాగ్‌కు అందించడంలో తెలంగాణ ఆర్థికశాఖ విముఖత చూపించినట్లు సమాచారం. కాగ్ వార్షిక గణాంకాల్లో ఇదే అంశాన్ని ప్రస్తావించడం గమనార్హం. తమకు ఆ వివరాలు రాలేదని కాగ్ రాతపూర్వకంగానే పేర్కొంది.

**ఆదాయం పెంచుకోవడం ద్వారా ద్రవ్య లోటు తగ్గింపుకు కసరత్తు..**

వివిధ మార్గాల ద్వారా రాష్ట్ర ఆదాయం పెంచుకోవడం ద్వారా ద్రవ్య లోటు తగ్గింపుకు ఆర్థిక శాఖ కసరత్తు చేస్తోంది. ఆదాయ వ్యయాల మధ్య పెరిగిపోతున్న అరతరం కారణంగా ఆదాయ, ద్రవ్య లోటు కూడా అంతే స్థాయిలో పెరిగిపోతోంది. దీనిని కొరతవరకైనా తగ్గిరచేరదుకు తాజాగా ఆర్థికశాఖ కసరత్తు ప్రారంభినట్లు సమాచారం. 2025-26 ఆర్థిక సంవత్సరం నాటికి ఆదాయ లోటును 2.4 శాతానికి, ద్రవ్య లోటును 3.5 శాతానికి తగ్గిరచాలని యోచిస్తోంది. దీనిపై కొద్ది రోజులుగా ఆర్థికశాఖ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు సమాచారం. నీతి ఆయోగ్ కూడా ఆదాయ, ద్రవ్య లోటుపై నిర్దిష్ట మార్గదర్శకాలు, పరిమితిని సూచిరచిన నేపథ్యంలోనే ఈ చర్యలకు ఉపక్రమిరచినట్లు తెలిసింది. ప్రస్తుతం ఆదాయ, ద్రవ్య లోటు పరిమితికి మించి కొనసాగుతున్నాయి. స్థూల జాతీయోత్పత్తి ఆధారంగా గణించే లోటు ప్రతి యేటా ప్రభుత్వానికి గుదిబండగానే మారుతోంది. జిఎస్‌డిపి ప్రస్తుతం రూ. 12 లక్షల కోట్లుగా రాష్ట్ర ప్రణాళిక శాఖ అంచనా వేసింది. ప్రస్తుతం ద్రవ్య లోటు ఫిబ్రవరి నాటికే రూ. 52 వేల కోట్ల వరకు చేరిపోయింది. అంటే జిఎస్‌డిపిలో నాలుగున్నర శాతం వరకు ఉన్నట్లు తేలింది. అదే ప్రసుత ధరల మేరకు ఈ లోటు 5.30 శాతంగా ఉన్నట్లు ప్రణాళికశాఖ గుర్తించింది. నీతి ఆయోగ్ మార్గదర్శకాల మేరకు కేవలం 3 శాతంగానే ఉండాలని, ఆ శాతం దాటకూడదని నిబంధనలు ఉన్నాయి. అందుకే 2025-26 నాటికి కనీసం 3.5 శాతానికైనా తగ్గించాలని ఆలోచన చేస్తున్నారు. ఆదాయ లోటు కూడా ఫిబ్రవరి వరకు 3.16 శాతానికిపైగానే రికార్డయింది. ఆదాయం తగ్గిపోయి, వ్యయం పెరిగిపోవడంతో ఆదాయ లోటు గణనీయంగా పెరిగిపోతూ వస్తోంది. దీనిపై దృష్టి సారించాలని ఆలోచిస్తున్నారు. ఖర్చులు తగ్గించుకోవడం ఇప్పట్లో సాధ్యం కాని పనిగా భావిస్తున్నందున, ఆదాయం పెరచుకోవడం ద్వారానే ఆదాయ లోటు తగ్గిరచుకోవాలని యోచిస్తున్నట్లు ఆర్థికశాఖ అధికారులు చెబుతున్నారు.

### రివర్స్ ఎటాక్ లో చింతమనేని



ఏలూరు, మే 30, చింతమనేని ప్రభాకర్. దెందులూరు మాజీ ఎమ్మెల్యే. ప్రభాకర్ ఎక్కడుంటే అక్కడ వివాదం అన్నట్టు రాజకీయాలు మారిపోయాయి. టీడీపీ ప్రభుత్వ హయాంలో ఆయన దూకుడే ఆ ప్రచారాన్ని తీసుకొచ్చింది. ప్రస్తుతం అధికార బలం లేకపోయినా అనుచరగణం వెంటే ఉంది. ఈ క్రమంలో చేసిన పనుల వల్ల వరసగా కేసుల్లో కూరుకుపోయారు చింతమనేని. అధికారంలో ఉన్నప్పుడు.. గత ఎన్నికల టైమ్‌లో వైసీపీపై ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పటికీ రాజకీయంగా కాకరేపుతున్నాయి. కేసులంటే భయపడని చింతమనేని.. తాజాగా కొత్తదారి ఎంచుకోవడంతో చర్చగా మారింది. తనకు ప్రాణహాని ఉందని.. తన అనుచరులనూ వేధిస్తున్నారని ఆరోపిస్తూ కోర్టుకు, కేంద్ర హోంశాఖకు, గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు చింతమనేని. 2019 ఎన్నికల తర్వాత తనపై భౌతికంగా దాడులు చేస్తున్నారన్నది చింతమనేని ఆరోపణ. తనతోపాటు ఉన్నవారినీ.. చివరకు తన లాయర్‌ను కూడా ఇబ్బంది పెడుతున్నారని ఫైర్ అవుతున్నారు. ఇప్పుడు తనను చంపేందుకు ప్రయత్నిస్తున్నారని ఏలూరు కోర్టులో ప్రైవేట్ పిటిషన్ వేసేశారు చింతమనేని. ప్రభుత్వ సలహాదారు సజ్జలతోపాటు మాజీ డీజీపీ గౌతంసవాంగ్ తదితర 21 మందిపై ఆ పిటిషన్‌లో ఆరోపణలు చేశారు. నిన్నమొన్నటి వరకు కేసులంటే లెక్కేచేయని చింతమనేని ఇపుడు తన ప్రాణానికి ముప్పుందని గవర్నర్, కేంద్ర హోంశాఖలతోపాటు కోర్టును ఆశ్రయించడమే ఆసక్తి కలిగిస్తోంది. ఈ పరిణామాలు చూసిన వారు చెబుతున్నది ఒక్కటే.. అధికారిపార్టీపై చింతమనేని రివర్స్ అటాక్ మొదలు పెట్టారని. చేతిలో అధికారం ఎలాగూ లేదు. ఇప్పుడు తిరగబడి పోరాడితే పోయేదేం లేదని ఫిక్స్ అయినట్టు కనిపిస్తోంది. ఈ ఆలోచనతోనే వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఫిర్యాదులు మొదలుపెట్టారు చింతమనేని. పైగా ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే ఇబ్బంది పెడుతున్నారని స్వరం పెంచారు. ఈ చర్యలతో డీలాపడ్డ కేడర్‌కూ ధైర్యం వస్తుందని లెక్కలు వేస్తున్నారట. దెందులూరులో తాను అమలు చేయబోయే యాక్షన్ ప్లాన్‌కు కేడర్ అంతా ధైర్యంగా సహకరిస్తుందని అభిప్రాయపడుతున్నారట. ఇప్పటికే బాదుడే బాదుడు పేరుతో నియోజకవర్గంలో పర్యటిస్తున్న చింతమనేని ఇకపై ఏం జరిగినా అమీతుమీ తేల్చుకోవాలని అనుకుంటున్నారట. మరి.. చింతమనేని ఎంచుకున్న ఈ మార్గం ఆయనకు ఎలాంటి ఫలితాన్ని ఇస్తుందో చూడాలి.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా సమస్యల పైన కేంద్ర సహాయ మంత్రికి
### వినతి పత్రం అందించిన యువనేత బీపీ నాయక్



బోనకల్, మే 30 ప్రజా పాలన ప్రతినిధి: అధికార పర్యటన నిమిత్తం ఖమ్మం పట్టణానికి వచ్చిన కేంద్ర సామాజిక న్యాయ , సాధికారిత శాఖ సహాయ మంత్రివర్యులు కుమారి ప్రతిమ భూమిక్, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ సాదరంగా ఆహ్వానించారు. పర్యటనలో భాగంగా ఉన్న మంత్రివర్యులను స్థానిక బీజేపీ యువనేత బీపీ నాయక్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లా బోనకల్ మండలంలోని పలు జటిలమైన సమస్యలను పరిష్కారం కోరుతూ వినతిపత్రం సమర్పించారు. అందులో భాగంగా ఎస్సీ వర్గీకరణ, ఎస్టీ రిజర్వేషన్ల పెంపు, జిల్లాలో నమోదైన పలు అట్రాసిటీ కేసుల పురోగతి కోసం, మహిళా సాధికారత, మహిళాభివృద్ధి కార్యక్రమాల గూర్చి, గ్రామాల్లో మౌలిక సదుపాయాలు సిసి రోడ్లు, తాగునీటి సరఫరా,బోనకల్ గ్రామానికి ఐటిఐ, డిగ్రీ కాలేజ్, రైల్వే స్టేషన్ , హిందూ స్మశాన వాటికకు వెళ్ళు మార్గాలకు బిటి రోడ్డు, చిరు వ్యాపారుల నిమిత్తం జనతా మార్కెట్ కొరకు స్థలం సేకరణ, భద్రాచలంలో గిరిజన యూనివర్సిటీ, ఖమ్మం నగరంలో అంబేద్కర్ టెక్నికల్ యూనివర్సిటీ, ఉద్యోగాన్వేషణలో ఉన్న నిరుద్యోగులకు ట్రైనింగ్ సెంటర్స్, ప్లేయింగ్ గ్రౌండ్, వ్యాయామశాల, ఉన్నత విద్యాభ్యాసం చేసేవారికి స్కాలర్షిప్పులు, దివ్యాంగులకు, మానసిక లేదా శారీరక వికలాంగులకు చేయూతనిచ్చే విధంగా కొన్ని పరికరాలు ప్రణాళికల గూర్చి, అలాగే జిల్లాలో విచ్చలవిడిగా లభ్యమవుతున్న మాదకద్రవ్యాలను అరికట్టే యోచనను గూర్చి, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు సద్వినియోగం అయ్యే విధంగా తదితర ముఖ్య అంశాలతో క్లుప్తంగా మంత్రివర్యులు ప్రతిమా భూమిక్ కి విన్నవించగా చిరునవ్వుతో స్పందించి ప్రత్యుత్తరంగా జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, యువనేత బీపీ నాయక్ ఫోన్ నెంబర్లు అడిగి తీసుకొని బదులుగా త్వరలోనే మంచివార్త చెబుతామని మంత్రి అన్నారు. స్పందించిన మంత్రి కి నాయకులు అభినందనలు తెలిపారు.

## రౌతు జగన్నాథం సంతాప సభ కు మండల సిపిఎం నాయకులు



బోనకల్, మే 30 ప్రజా పాలన ప్రతినిధి: మండల సిపిఎం నాయకులు, చింతకాని మండలం నాగులవంచ గ్రామానికి చెందిన కమ్యూనిస్టు పార్టీ సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ రౌతు జగన్నాథం మరణించారు. ఆయన అంతిమ యాత్రకు మండల సిపిఎం నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తమ్మినేని వీరభద్రం, బండి రమేష్, చింతలచెరువు కోటేశ్వరరావు, మండల సిపిఎం పార్టీ కార్యదర్శి దొండపాటి నాగేశ్వరరావు, రామారావు ముష్టికుంట్ల సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన జర్నలిస్టులకి అక్రిడేషన్ కార్డులు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి: యం.అర్.ఒ. కి ఎనతి



పాలేరు మే 30 ప్రజాపాలన ప్రతినిధి :అర్హత గల జర్నలిస్టు లకు వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని నేలకొండపల్లి ప్రింట్ మీడియా కమిటీ ఆధ్వర్యంలో తాసిల్దార్ దార ప్రసాద్, కు వినతి పత్రం అందించారు .నేలకొండపల్లి లోని పనిచేస్తున్న జర్నలిస్ట్ ప్రతి ఒక్కరికి నిబంధనలు సడలించి అక్రిడేషన్స్ ఇవ్వాలని, ఇంటి స్థలం లేదా డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా జర్నలిస్ట్ హెల్త్ కార్డు వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు మైసా శ్రీనివాస రావు, ప్రధాన కార్యదర్శి. గంజికుంట్ల వెంకన్న,గౌరవ అధ్యక్షులు పెంటమల్ల కోటయ్య,ఉపాధ్యక్షుడు వంగవీటి పవన్, కోశాధికారి విజయ్, సహాయ కార్యదర్శి మామిడి ప్రవీణ్, అడెపు ఉపేందర్, ఐ జే యు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి పొలంపల్లి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు..

## ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన పోటీలు



మధిర, మే 30 ప్రజా పాలనప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో సోమవారం నాడుస్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు ఈపిఆర్ టి ఐ మరియు సి సి ఈ ఆదేశాలనుసారం జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు తెలుగు విభాగము నందు శీలం ఇందిరా ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రథమ ,ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులు వివరాలను సీసీకి పంపించినట్లు ప్రిన్సిపల్ ఏఎల్ఎన్ శాస్త్రి తెలియజేశారు.

## బాలల సంరక్షణ కొరకు కేంద్రం ప్రత్యేక చేయూత: ప్రధానమంత్రి నరేంద్రమోదీ



మంచిర్యాల బ్యూరో, మే30, ప్రజాపాలన :కొవిడ్-19 కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల సంరక్షణ కొరకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చేయూత అందిస్తుందని దేశ ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పి.ఎం. కేర్స్ ఫర్ చిల్డ్రన్ లబ్ధిదారులను ఉద్దేశించి ప్రసంగించారు. కొవిడ్-19 విపత్కర పరిస్థితులలో కరోనా కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల సంరక్షణ, భవిష్యత్తు కొరకు భరోసా కల్పించేందుకు గాను ప్రతి పి.ఎం. కేర్స్ ఫర్ చిల్డ్రన్ లబ్దిదారుల సంబంధిత పోస్టాఫీస్ ఖాతాలో 10 లక్షల రూపాయలు ఎఫ్.డి. చేయడం జరిగిందని తెలిపారు.. ఈ మొత్తంపై వడ్డీని 18 సం౦ఎలు నిండిన తరువాత 23 సం?లు నిండే వరకు వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. 23 సం?లు నిండిన అనంతరం నదరు లబ్దిదారుల ఎఫ్.బి. ఖాతాలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. 10 లక్షల రూపాయల బెనిఫిట్తో పాటు, 5 లక్షల రూపాయల విలువైన పి.ఎం.జె.ఎ.వై. ఆరోగ్యకార్డు, ప్రధాని లబ్ధిదారులకు వ్రాసిన లేఖ, ధృవపత్రాలను అందించారు. మంచిర్యాల జిల్లాలో గుర్తించిన 6 మంది లబ్దిదారులకు బాలల సంరక్షణ విభాగం, డబ్ల్యు.డి. %డ% డి.డబ్ల్యు. ద్వారా అత్యవసర అవసరాలకు అధికారులను సంప్రదించేందుకు గాను ఒక మొబైల్ ఫోన్, నిత్యావసర సరుకులను జిల్లా కలెక్టర్ భారతి హోళికేరి లబ్దిదారులకు బెనిఫిట్ కిట్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలకు అందించిన మొబైల్ ఫోన్ ను వినియోగించి అత్యవసర అవసరాలకు సంబంధిత అధికారులను సంప్రదించా లని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, జిల్లా సంక్షేమాధికారి ఉమాదేవి. డి.సి.పి.ఓ. ఆనంద్, సంబంధిత శాఖల అధికారులు, లబ్దిదారులు, సంరక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వర్క్ షాప్ కు గొల్లగూడెం సర్పంచ్..

**వెంకట్ కు దక్కిన అరుదైన అవకాశం..**



తల్లాడ, మే 30 (ప్రజాపాలన న్యూస్): హైదరాబాద్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అండ్ పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో రాజేందర్ నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి సెమినార్ కు ఖమ్మంజిల్లా తల్లాడ మండలంలోని గొల్లగూడెం గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షులు నారపోగు వెంకట్ ఎంపికయ్యారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం డీపీవో వెంకట్ కు ఉత్తర్వులను అందించారు. గ్రామాల్లో పోషకాహార లోపం, పంచాయతీల పాత్ర అనే అంశం పై రాష్ట్ర స్థాయిలో జరురుగుతున్న ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రాంకి ఆయన వెళ్లనున్నారు. జిల్లా నుండి ఎంపిక కావడంతో సర్పంచ్ వెంకట్ కు అరుదైన అవకాశం దక్కింది. ఇటువంటి ప్రోగ్రాం వల్ల అనేక విషయాలు తెలుసుకోవచ్చునన్నారు. వెంకట్ ఎంపిక పట్ల పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

## షర్మిలమ్మ పాదయాత్రకు అపూర్వ స్పందన

**వైయస్సార్ తెలంగాణ పార్టీ దళిత విభాగం జిల్లా అధ్యక్షులు మద్దెల**



మధిర రూరల్ మే30 ప్రజా పాలన ప్రతినిధి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరగాలంటే రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్ తెలంగాణ పార్టీని గెలిపించాలని ఆపార్టీ దళిత విభాగం ఖమ్మం జిల్లా అధ్యక్షులు రిటైర్డ్ సీఐ మద్దెల ప్రసాదరావు కోరారు. శనివారం వేంసూర్ లో కొనసాగుతున్న వైయస్ షర్మిల పాదయాత్రలో ఆయన పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా మద్దెల ప్రసాదరావు మాట్లాడుతూ నిధులు నీళ్ల నియామకాల కోసమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ 8 ఏళ్ల పాలనలో ప్రజలకు ఎటువంటి మేలు జరగలేదన్నారు దీన్ని గ్రహించిన వైఎస్ షర్మిల మండుటెండను సైతం లెక్కచేయకుండా రాష్ట్రంలో రాజన్న రాజ్యాన్ని స్థాపించడం కోసం పాదయాత్ర చేస్తున్నారని ఆయన తెలిపారు. షర్మిల అధికారంలోకి వస్తే పోడు భూములకు పట్టాలు ఇస్తారని ఎస్సీ ఎస్టీ బీసీ గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా కృషి చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. నిరుద్యోగులకు, మహిళలకు రైతులకు యువతకు షర్మిలకు అండగా ఉండి పోరాటాలు చేస్తారన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే పేరుతో మధిర నియోజకవర్గంలో రెండు పంటలు పండే రైతులకు చెందిన భూములను అధికారులు బలవంతంగా తీసుకుంటే సహించేది లేదన్నారు. పాదయాత్ర రాష్ట్ర కో-ఆర్డినేటర్ వాడుక రాజగోపాల్ ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కో ఆర్డినేటర్ గడిపల్లి కవిత నాయకత్వంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు లక్కినేని సుదీర్ ఆధ్వర్యంలో వైఎస్ షర్మిల పాదయాత్ర విజయవంతంగా కొనసాగుతుందన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన ఆళ్ళపాడు రైతు అల్లిక రాములు, సర్పంచ్ మర్రి తిరుపతిరావు

**రైతు సమస్య తీరుస్తానని కలెక్టర్ భరోసా ఇచ్చినారు**



బోనకల్, మే 30 ప్రజా పాలన ప్రతినిధి: మండలంలోని అల్లపాడు గ్రామ రైతు అల్లిక రాములు సోమవారం జిల్లా కలెక్టర్ గౌతమ్ నీ కలిసి తన భూమి385 ఆ2ను గత మూడు సంవత్సరాలుగా వత్సవాయి గ్రామ నికి చేందిన నరమనేని వేంకమ్మకు అప్పటి విఆర్ ఓ తప్పిదం వలన వారికి పాస్ బుక్ ఇచ్చినారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ఆఫిషల చుట్టూ తిరుగుతూ వారిద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని అల్లిక రాములు వారిని ఒప్పించుకోని రిజేష్టసను పిజు తయారు చేసుకున్నప్పకి ఆభూమి దరణి లో పి ఓ బి లో పడినందున ఇప్పటి వరకు ఆగిపోయింది. దరణి లో కోన్ని మార్పు లు చేసి నందున సోమవారం కలేక్టరు ని కలిసి నందున రైతుకు కలేక్టరు నీ సమస్య పరిష్కారం అవుతుంది అనడంతో ఆ రైతు ఉపిరి పిల్చుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఆళ్లపాడు సర్పంచ్ మర్రి తిరుపతిరావు పాల్గొన్నారు.

## అర్ ఎస్ఎస్ పౌండేషన్ అదర్యంలో మానవీయ కథనానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు



జన్నారం రూరల్, మే 30, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండలం జర్నలిస్టు కు మానవీయ కథనానికి ఉత్తమ జర్నలిస్టు అవార్డు లభించిందని ఈ అవార్డును రాష్ట్ర అర్తిక శాఖ మంత్రి హరీష్ రావు చేతుల మీదుగా జన్నారం సాక్షి జర్నలిస్టు అమరకోండ సతీష్ సోమవారం లభించిందని అన్నారు, ఈ ప్రోగ్రాం అర్ ఎస్ ఎస్ పౌండేషన్ అదర్యంలో హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన దానికి అవార్డు ఇవ్వడం రాసిన పలువురికి రాష్ట్ర ఆర్థిక మంత్రి అవార్డు అందజేశారు.

## సెల్ ఫోన్ షాప్ లో దొంగతనం చేసిన నేరస్తుడిని అరెస్ట్

**పట్టుకున్న పోలీసులకు రివార్డులను అందించిన డిసిపి**



బెల్లంపల్లి మే 30 ప్రజా పాలన ప్రతినిధి: ఇటీవల బెల్లంపల్లి పట్టణం లోని సోనీ మొబైల్స్ లో దొంగతనం చేసి సెల్ ఫోన్లు, మరియు నగదును ఎత్తుకెళ్లిన చత్తీస్ఘడ్ రాష్ట్రానికి చెందిన యాదారామ్ పటేల్ ను ఎట్టకేలకు సోమవారం అరెస్టు చేశామని మంచిర్యాల డిసిపి అఖిల్ మహాజన్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.దొంగిలించిన 17 సెల్ఫోన్లలో మహారాష్ట్రలో అపరిచితులకు కొన్ని అమ్ముకొని, తిరిగి దొంగతనం చేయడానికి బెల్లంపల్లి కి వచ్చి, బెల్లంపల్లి రైల్వే స్టేషన్లో, సోమవారం అనుమానాస్పదంగా తిరుగుతుండగా, అప్పటికే నిఘా ఉంచిన పోలీసులు, స్థానిక వన్టౌన్ సిఐ రాజు ఆధ్వర్యంలో పట్టుకొని విచారించగా, సెల్ ఫోన్ షాప్ లో దొంగతనం చేసింది నేనే అని ఒప్పుకోవడంతో, తన వద్ద వెతకగా దొంగిలించిన 5 సెల్ ఫోన్లు, ఐదు వేల రూపాయల నగదు లభించిందని, తెలిపారు. సెల్ ఫోన్ షాపులో దొంగతనం చేసిన నిందితున్ని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన వన్ టౌన్ సిఐ ముస్కే రాజును, కానిస్టేబుల్ సంపత్, కనకయ్య లను అభినందించి , నగదు రివార్డులను అందించారు.


"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?
ప్రశ్న మాది - లక్ష మీది

నేటికీ సమాజంలో గౌతమ బుద్ధ , జ్యోతిరావు పూలే, డాక్టర్ అంబేద్కర్, బాబు జగజీవన్ రామ్, బీ పీ మండల్ , షేక్ ఫాతిమా, సురవరం ప్రతాపరెడ్డి , త్రిపురనేని రామస్వామి చౌదరి , రఘుపతి వెంకటరత్నం నాయుడు మొదలగువారు అంటే ఎవరో అని తెలియని వాళ్ళు ఉన్నారు. ఈ మధ్య కాలంలో కొందరు రాజకీయ నాయకులు బహుజన మహనీయుల చిత్రపటాలను చూసి ఎవరు వీళ్ళు అని ప్రశ్నించిన సందర్భాలు నెలకొన్నాయి.

మన బహుజన సామాజిక స్ఫూర్తిదాతల చరిత్ర, ఉద్యమ స్ఫూర్తి మరుగున పడిపోవడంవల్ల భావితరాలకు స్ఫూర్తి మరియు దేశాభివృద్ధిలో పురోగతి ఉండదు. అందువల్ల అన్ని కులాలలోని మహానుభావుల చరిత్రను ప్రపంచానికి తెలియచెప్పాలనే ఉద్దేశంతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో మాస్టర్ కీ టీవీ (అంబేద్కర్ టీవీ) ఛానల్ లో

"మీలో ఎవరు లెజెండ్ బహుజన్ ?"
ప్రశ్న మాది - లక్ష మీది

అనే ఒక సరికొత్త ప్రోగ్రాం ను ప్రారంభించబోతున్నాం.

ఈ కార్యక్రమానికి నాంది పలుకుతూ స్పాన్సర్ చేసిన వారి వివరములు :

12.పర్లపల్లి చారిటబుల్ ట్రస్ట్ Rs 5000/-
13.ఓగూరి నాగేశ్వరరావు చారిటబుల్ ట్రస్ట్, Rs 5000/-
14.కుసుమ కమల రత్నం మెమోరియల్ ట్రస్ట్ Rs 2000/-
15. రత్నశ్రీ పార్స్ ఏపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ Rs 2000/-

స్పాన్సర్ చేసిన వారికి ధన్యవాదములు

ఈ ప్రోగ్రాంకు స్పాన్సర్ చేయదలిచిన వారు ఈ క్రింది నెంబర్ను సంప్రదించగలరు
మా అకౌంట్ వివరాలు :

Cell No. 9154958315

మీరు Sponsorship amount ను Jai B Bhoomi News Channel Limited - A/c. No: 38072051879 , IFSC : SBIN0005893, State Bank of India,Bazarghat Branch,Hyderabad
అకౌంట్ కు పంపించిన కౌంటర్ ఫైల్ తో పాటు మీ వివరాలు పోస్ట్ ద్వారా లేక masterkeytv234@gmail.com ఈ మెయిల్ కు పంపించగలరు.

ప్రజాపాలన

సంపాదకీయం

మంగళవారం 31, మే 2022

## క్షమాభిక్షలోనూ ఇన్ని రాజకీయాలా?

రాజీవ్‌గాంధీ హత్యకేసులో దోషి పేరరివాళన్ విడుదలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నవారు భారత శిక్షాస్మృతిని అర్థం చేసుకోవడం లేదు. ఈ దేశంలో ఒక నేర ఘటన రాజకీయ రంగును పులుముకున్నప్పుడు దానిపై రాజకీయ అభిప్రాయాలే తప్ప, నేర న్యాయ వ్యవస్థ అభిప్రాయాలకు ప్రాధాన్యం ఉండదనేది స్పష్టం. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు గవర్నర్ కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ ఆదేశాలకు అనుగుణంగా శాసించబోవడం ఏమాత్రం అంగీకారయోగ్యం కాదు. దేశ శాసనాలకు అనుగుణంగా కాకుండా భౌగోళిక రాజకీయ పరిస్థితులను బట్టి కేంద్ర ప్రభుత్వాలు వ్యవహరించడం ఆశ్చర్యం కలిగిస్తుంది. కేంద్ర ప్రభుత్వాలు తమ బాధ్యతను నెరవేర్చకపోవడం వల్లే న్యాయస్థానం పేరరివాళన్ కేసును ఈ విధంగా పరిష్కరించాల్సి వచ్చింది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తనకున్న అధికారాలను ఉపయోగించుకున్న సుప్రీంకోర్టు, రాజీవ్ గాంధీ హత్య కేసులో దోషి ఏజీ పేరరివాళన్ విడు దలకు ఆదేశించింది. సుప్రీంకోర్టు చర్య మిశ్రమ స్పందనలకు తావి చ్చింది. ఈ తీర్పు ఉగ్రవాదానికీ, డబ్బు బలానికీ విజయమని తమిళ నాడు కాంగ్రెస్ ప్రతినిధి పేర్కొన్నారు. ఈ చిన్నపాటి నిరసనలను పక్కన బెడదాం. సుప్రీంకోర్టు తీర్పును మాత్రం సమాజంలోని వివిధ వర్గాలు స్వాగతించాయి. రెండు దశాబ్దాలకు పైగా ఈ కేసు కొనసాగిన క్రమానికీ, వివిధ దశల్లో అది ప్రేరేపించిన ఘర్షణకూ ముగింపు లభిం చినట్లయిందని వీరు భావిస్తున్నారు. పైగా రాజ్ భవన్‌కూ, సచివాల యానికీ మధ్య నడిచిన పోరుకు కూడా ఈ తీర్పు ముగింపు పలికింది. రాజీవ్ గాంధీ హత్యానంతరం, ఆ హత్యకు కుట్రపన్నారన్న ఆరో పణపై నిర్బంధించిన నిందితులను టాడా చట్టం (తీవ్రవాద, విధ్వం సక చర్యల నిరోధక చట్టం) 1987 కింద విచారించారు. ఐపీసీ కింద నేర విచారణ పద్ధతికి భిన్నంగా ఎస్పీ స్థాయి అధికారి ముందు నిందితులు నేరం ఒప్పుకొంటే సరిపోతుందని ఈ చట్టం అనుమతిం చింది. రాజీవ్ హత్యకు కుట్రపన్నారన్న ఆరోపణకు గురైన 26 మంది నిందితులంద రికీ టాడా స్పెషల్ కోర్టు ఉరిశిక్ష విధించింది. ఉరిశిక్షకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవచ్చని మాత్రమే టాడా నిబంధనలు చెబుతున్నాయి కానీ టాడా కింద నేరాలను స్పష్టంగా వెల్లడించలేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎందుకంటే ఉగ్రవాద చర్యలకు సంబం ధించి అంతవరకు ఏ కేసునూ విచారించి ఉండలేదని సుప్రీంకోర్టు పేర్కొంటూ రాజీవ్ హత్యకేసులో 22 మంది నిందితులకు పడ్డ ఉరిశిక్షలను సవరించింది. నళిని, పేరరివాళన్, మురుగన్, శాంతన్‌ల ఉరిశిక్షను మాత్రమే 1999లో ఖరారు చేసింది. దాంతో ఆ నలుగురూ ఆర్టికల్ 161 కింద తమకు క్షమాభిక్ష పెట్టాలని తమిళనాడు గవర్నర్‌కు పిటిషన్ పెట్టుకున్నారు. నాటి రాష్ట్ర గవర్నర్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి ఫాతిమా బీవీ అప్పటి ముఖ్యమంత్రి కరుణానిధి నేతృత్వంలోని కేబినెట్ సలహా తీసుకో కుండానే వారి పిటిషన్‌ను తోసిపుచ్చారు. మంత్రిమండలి సలహా తీసు కోకుండా క్షమాభిక్ష అధికారాలను ఉపయోగించలేరని మద్రాస్ హైకోర్టు తీర్పు చెప్పింది. దాంతో బంతి తమిళనాడు ప్రభుత్వానికి తిరిగొచ్చింది. అప్పటికే ఎల్టీటీఈ పట్ల కరుణానిధి ప్రభుత్వం మెత్తటి వైఖరితో ఉందని విమర్శలకు గురవుతోంది. దాంతో ఈ నలుగురిలో నళినికి మాత్రమే ఉరిశిక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలనీ, పేరరి వాళన్ సహా మిగతా ముగ్గురి అప్పీలును తోసిపుచ్చవచ్చనీ తమిళ నాడు ప్రభుత్వం రాష్ట్ర గవర్నర్‌కు సలహా ఇచ్చింది. ఉరిశిక్షకు గురైనవారికి తన అసాధారణ అధికారాలను ఉపయోగించి క్షమాభిక్ష పెట్టడంలో గవర్నర్‌కు కూడా పరిమితులున్నాయి. 1978లో ఐపీసీకి పార్లమెంట్ సవరణ చేసి సెక్షన్ 433ఏ ప్రవేశ పెట్టింది. దీని ప్రకారం ఖైదీలు 14 సంవత్సరాల కనీస శిక్షాకాలాన్ని పూర్తి చేసుకుంటేగానీ వారిని విడుదల చేయడానికి వీల్లేదు. ఆర్టికల్ 72 కింద తమకు క్షమాభిక్ష పెట్టాలని పేరరివాళన్, మరో ఇద్దరూ రాష్ట్రపతిని అభ్యర్థించారు. అయితే ఇద్దరు భారత రాష్ట్రపతులు కేఆర్ నారాయణన్, ఏపీజే అబ్దుల్ కలామ్ తమ పదవీకాలంలో వీరికి క్షమాభిక్ష ఆదేశాలను పాస్ చేయలేదు. కానీ 11 సంవత్సరాల జాప్యం తర్వాత మూడో రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ వీరి పిటిషన్లను తిరస్కరిం చారు. దీంతో తమిళనాడు శాసనసభ అసాధారణ చర్య చేపట్టింది. రాజీవ్ హత్యకేసులో శిక్ష అనుభవిస్తున్న ఏడుగురు ఖైదీలకు క్షమాభిక్ష పెట్టాలని 2011లో తీర్మానం చేసింది. తర్వాత వారికి ఉరిశిక్ష అమలు చేసేనాటికి వీరు మద్రాస్ హైకోర్టు తలుపులు తట్టారు. తమపై ఉరిశిక్ష వారెంటును సవాలు చేశారు. ఈ కేసులు సుప్రీంకోర్టుకు బదిలీ అయ్యాయి. నిర్దిష్ట కాలంలో వీరి క్షమా భిక్షపై నిర్ణయం తీసుకోకుండా భారత రాష్ట్రపతులు జాప్యం చేయడం సరైంది కాదనీ, పైగా నళిని మినహా ఉరిశిక్ష ఖరారైన ముగ్గురిపై 11 ఏళ్లుగా ఉరితాడు వేలాడుతూనే ఉందనీ చెబుతూ సుప్రీంకోర్టు వీరి ఉరిశిక్షలను రద్దుచేసి యావజ్జీవ శిక్షగా మార్చింది. ఈలోగా, 2014 ఫిబ్రవరి 19న తమిళనాడు కేబినెట్ ఈ ఏడు గులు ఖైదీలను విడుదల చేయాలంటూ గవర్నర్‌కు సూచించింది. కేంద్ర ప్రభుత్వం తర్వాత ఒక పిటిషన్ వేసి ఈ కేసును సుప్రీంకోర్టుకు బదిలీ అయ్యేలా చేసింది. ఈ కేసును విచారించిన సుప్రీంకోర్టు బెంచ్, యావజ్జీవం అంటే ఖైదీ జీవితకాలం పొడవునా నిర్బంధంలోనే ఉండా లని తీర్పు చెప్పింది. శిక్షాకాలాన్ని తగ్గించాల్సిందిగా సీఆర్పీసీ సెక్షన్ 432 కింద దరఖాస్తు చేసుకోవచ్చని వీలు కల్పించింది. ఉరిశిక్షలు పడిన వారందరికీ ఈ తీర్పు వర్తిస్తుందని చెప్పింది. దాంతో ఈ ఏడుగురు ఖైదీలు మరోసారి తమ శిక్షాకాలం తగ్గించాలని కోరుతూ తమిళనాడు గవర్నర్‌కు పిటిషన్ పెట్టుకున్నారు. వారికి క్షమాభిక్ష పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా సలహా ఇచ్చింది. గవర్నర్ స్పందించకపోవడంతో నళిని కోర్టుకు వెళ్లింది. మద్రాస్ హైకోర్టు దీనిపై ఏ ఆదేశమూ ఇవ్వలేదు. పైగా గవర్నర్ తన రాజ్యాంగ బద్ధ విధులను నిర్వర్తించనందుకు ఎవరూ ప్రశ్నించజాలరనీ, తాను కోర్టులకు జవాబుదారీ కాదనీ వ్యాఖ్యానించింది, తర్వాత పేరరివాళన్ తల్లి అర్పుతమ్మాళ్ తన కుమారుడికి పెరోల్ ఇవ్వాలని పిటిషన్ వేసిన ప్పుడు మాత్రం గవర్నర్ జాప్యాన్ని కోర్టు ప్రశ్నించింది. ఈ ఏడుగురు ఖైదీలను విడుదల చేయాలంటూ రాష్ట్ర కేబినెట్ ఇచ్చిన సలహాను గవర్నర్ దీర్ఘకాలం తొక్కిపెట్టి ఉంచలేరని వ్యాఖ్యానించింది. 2018 సెప్టెంబర్ 9న ఈ ఏడుగురు ఖైదీల క్షమాభిక్ష పిటిషన్‌పై తమిళనాడు అసెంబ్లీ మళ్లీ తీర్మానం చేసింది. కానీ దాని మీద కూడా గవర్నర్ ఏ చర్యా తీసుకోలేదు. కోర్టు ఒత్తిడి చేయడంతో ఈ విష యాన్ని రాష్ట్రపతి నిర్ణయించాలని గవర్నర్ ప్రకటించారు. ఈ వ్యవ హారం తిరిగి సుప్రీంకోర్టుకు వెళ్లింది. అన్ని పరిస్థితులనూ ఆకళింపు చేసుకున్న తర్వాత మాత్రమే ఆర్టికల్ 142 కింద సుప్రీంకోర్టు పేరరి వాళన్ విడుదలకు ఆదేశించింది. భారత శిక్షాస్మృతిని నిస్సందేహంగా సంస్కరించాలనీ, అది నిర్బంధపూరితంగా ఉండరాదనీ సుప్రీంకోర్టు వ్యాఖ్యానిస్తూ, ఒక అనాగరిక నేరానికి అనాగరిక శిక్ష పరిష్కారం కానే కాదని అభిప్రాయ పడింది. పేరరివాళన్ విడుదలకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నవారు భారత శిక్షాస్మృతిని అర్థం చేసుకోవడం లేదు. పైగా తన విడుద లకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వు వెనుక కారణాన్ని వీరు గ్రహించడం లేదు. అంతిమంగా ఈ దేశంలో ఒక నేర ఘటన రాజకీయ రంగులు పులుముకున్నప్పుడు దానిపై రాజకీయ అభిప్రాయాలే తప్ప, నేర న్యాయ వ్యవస్థ అభిప్రాయాలకు ప్రాధాన్యం ఉండదనేది స్పష్టం.

# గంజాయిలా పొగాకును నిషేధించాలి

(మే 31 నో టుబాకో డే సందర్భంగా ప్రత్యేక వ్యాసం)







మన వాళ్ళు, మన స్వంత మనుష్యులు చెడు వ్యసనాలకు లోనైతే ఖచ్చితంగా హెచ్చరిస్తాం, ఎందుకంటే వాళ్ళు మనకు కావలసిన వాళ్ళు కాబట్టి, యిది మనం మనవాళ్ళనుకున్న వాళ్ళపట్ల కనబర్చే ప్రేమ, బాధ్యత. కానీ నగరంలో ఒక డాక్టర్ గత 21 సంవత్సరాలుగా చెవిని యిల్లు కట్లుకుని పోరాటం చేస్తూనే వున్నారు. వీరికి సమాజం పట్ల తన వాళ్ళు అయినా కాకపోయినా తోటి మనుష్యులు పట్ల ఎంతటి బాధ్యత వహిస్తున్నారో ఈ డాక్టర్ గురించి తెలిసిన ప్రతి ఒక్కరూ ఆశ్చర్యపోక తప్పదు. ఒక వైపు అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూనే మరోవైపు ఉచిత ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఆయన చేస్తున్న పోరాటం కనిపించే శత్రువు మీదే ఆ శత్రువు మరెవ్వరో కాదు. ఏటా దేశంలలో పది లక్షల మంది, ప్రపంచవ్యాప్తంగా యాభై లక్షల పై చిలుకు కేవలం పొగాకు ఉత్పత్తులు వాడటం ద్వారా మృత్యవాత పడుతున్నట్లుగా ప్రపంచ ఆరోగ్య సంస్థ గణాంకాలు వెల్లడి చేస్తున్నాయి. పొగాకు ఉత్పుత్తులు అనగా బీడి, చుట్ట, సిగరెట్, ఖైనీ, గుట్కా, జర్దా వంటివి. ఇవి నేరుగా వినియోగించేవారితో పాటు వారిప్రక్కన వుండే కుటుంబ సభ్యులు కూడా ఆరోగ్య సమస్యల పాలయ్యి చివరికి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశాలు ఎక్కువ. ఒక సిగిరెట్ తాగితే సుమారు 8 నుండీ 11 నిమిషాల ఆయుష్శు క్షీణిస్తుందని నిపుణులైన వైద్యులు చెబుతున్నారు. సిగిరెట్ పొగలో 7000 కంటే ఎక్కువ ప్రమాదకరమైన రసాయన విషపదార్థాలు వుంటాయి. ఇవి 69 రకాల క్యాన్సర్లకు దారితీస్తున్నాయి. ప్రపంచంలో చైనా తరువాత పొగాకు ఉత్పత్తులను వాడుతోంది భారతదేశం. గ్లోబల్ అడల్ట్ టుబాకో సర్వే ప్రకారం 42.4శాతం, 14.2శాతం మహిళలు పొగాకు ఉత్పత్తుల సేవనానికి అలవాటుపడి వివిధ రకాల క్యాన్సర్లతో జీవితాలను ఛిద్రం చేసుకుంటున్నారు. దేశంలో నమోదైన క్యాన్సర్ కేసుల్లో దాదాపు 30శాతం నుండీ 40శాతం వరకు నోటిక్యాన్సర్లే అని వైద్యులు తేల్చి చెప్పుతున్నారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ప్రకారం నేడు ప్రపంచంలో 1.3 బిలియన్ల మంది ధూమపానం వంటి దుర్వసనాలకు బానిసలవుతూ మృత్యువాతపడుతున్నారు. ధూమపానం చేసేవారిలో 80శాతం అల్పాదాయ దేశాల్లో నివసిస్తున్నారు. పొగాకు ఉత్పుత్తులువల్ల వచ్చే వ్యాధులు : సిగరెట్ తాగడం చాలామందికి ప్రక్కవారిని చూడటం ద్వారా అలవాటవుతుంది. మొదట్లో ఫ్యాషన్ గా మొదలై తరువాత దానిని ఒదులుకోలేని వ్యసనవై కూర్చుంటుంది. దీని ద్వారా నోటి క్యాన్సర్, గొంతు క్యాన్సర్, కిడ్నీ క్యాన్సర్, ఊపిరి తిత్తుల్లో క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, గుండె జబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్, ఆస్టియో ఆర్థ్రైటీస్, సొరియాసిస్, ఉదర క్యాన్సర్, మొదలైనవి. మనమేం చేయాలిః ధూమపానం వల్ల జరిగే నష్టం ప్రధానంగా వాటిని ఉపయోగించే వ్యక్తుల్లోనే కాక ప్రక్కనున్నవారికి కూడా హానికరం, కాబట్టి అటువంటి వ్యక్తులకు అవగాహన కల్పించడం చేయాలి. సిగరెట్ బీడి చుట్ట వంటివి తాగే వ్యక్తి వాటిని తాగి పొగను గాలిలోకి వొదలడం ద్వారా ఆ కలుషితమైన గాలిని పీల్చడం ద్వారా అనేకమంది వ్యాధుల పాలవుతున్నారు. కావున ప్రమాదం వ్యక్తులకే కాకుండా మొత్తం మానవ సమాజానికే కాబట్టి ప్రతి ఒక్కరినీ ఈ పొగాకు ఉత్పత్తులకు వ్యతిరేకంగా మోహరింపచేయాలి. పొగాకు ఉత్పత్తులపై మానవాళి మొత్తం యుద్ధం ప్రకటించాలి. అయితే ఈ పొగాకు ఉత్పుత్తులపై యుద్ధానికి సిద్ధమయ్యింది మొదటిగా డాక్టర్ ఓగూరి నాగేశ్వరరావు అని చెప్పాలి. సికింద్రాబాద్ లోని గాంధీ హాస్పిటల్లో 1989లో డెంటల్ సర్జన్ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ నాగేశ్వరరావు వృత్తిలో అడుగుపెట్టిన నాడే పొగాకు ఉత్పత్తులపై యుద్ధాన్ని ప్రకటించారు. ఆనాటి నుండీ నేటి వరకూ తను విశ్వసించిన మార్గాన్ని వదలి ప్రక్కకు రాలేదు. రెండు దశాబ్దాలకు పైగా ఆయన అలుపెరుగకుండా ఈ పోరాటం చేస్తూనే వున్నారు. ప్రభుత్వాలకు చిత్త శుద్ధి వుంటే పొగాకు ఉత్పత్తులపై పొగ త్రాగుట నేరం వంటి హెచ్చరికలు వేయించి చేతులు దులుపుకోవడం కాదు. అసలు పొగాకు పంటనే వాణిజ్య పంటల జాబితా నుండీ తొలగించాలనేది డాక్టర్ ఓగూరి నాగేశ్వరరావు ప్రధాన డిమాండ్. ఒకప్రక్క పొగాకు పండించడానికి ప్రోత్సాహకాలను యిస్తూ కేవలం సిగిరెట్ బీడీ గుట్కా వంటి పొగాకు ఉత్పత్తులపై హెచ్చరికలు ముద్రించడం ద్వారా ఒరిగే ఫలితం శూన్యమని కుండ బద్దలు కొట్టినట్లు చెబుతారు ఈ డాక్టర్. అమ్మకాలను నిషేదించడమే కాదు. పొగాకు ఉత్పుత్తులకు కారణమయిన పొగాకు పంటనే పండించకుండా రైతులను నిరుత్సాహపరచాలనే వీరి ప్రధాన ఆశయం. ఇంత కాలంగా బహుశా రాష్ట్రంలోనే కాదు దేశంలోనే పొగాకు ఉత్పుత్తులపై సమరశంఖం పూరించిన మరో డాక్టర్ లేరంటే అతిశయోక్తి కాదు. గాంధీ హాస్పిటల్ లో పనిచేసే రోజుల్లోనే సోషల్ వెల్ఫేర్ హాస్పిటల్ విద్యార్థినులు మొదలు అనేక ఫ్రీ డెంటల్ క్యాంపులు నిర్వహించడం ద్వారా మాటలు చెప్పడమే కాదు ఆచరించి చూపించడం ద్వారా అనేకమందికి ఆయన ఆదర్శప్రాయులుగా నిలిచారు. నోటి ఆరోగ్యమే మహా ఆరోగ్యం అంటూ డెంటల్ డాక్టర్ గా సరికొత్త యంనినాదంతో నోటి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ఎటువంటి ఉద్యమ నేపథ్యం లేదు కానీ వీరు చేసిన పోరాటాలు తన కొసం కొన్ని పేజీల చరిత్రను సృష్టించారు ఈ డాక్టర్. నగరంలో ఎంతో ప్రాధాన్యత వున్న గాంధీ హాస్పిటల్ మోండా మార్కెట్ నుండీ ప్రస్తుతం వున్న చోటుకు మారడానికి ప్రభుత్వాలతో అక్కడి డాక్టర్లు సిబ్బంది ఒక తరహా యుద్ధమే చేసారు. అటువంటి మహా పోరాటంలో డాక్టర్ నాగేశ్వరరావు పాత్ర ఒకరకంగా ప్రధానమయింది. ఆ ఉద్యమంలో డాక్టర్ నాగేశ్వరరావు ముందుండి పోరాడారు విజయం సాధించారు. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు ప్రధాన పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులతోనూ వీరు అలుపెరుగని పోరాటం చేసారు. తన ముందు వెనుక ఎవరున్నారో లేదో చూసుకొని ఉద్యమాలు చేయడం వీరికి తెలియదు. తనకు ఎదురుగా నిలిచిన ప్రత్యర్ధి ఎవరనేది కూడా ఆయన ఆలోచించరు, ఒక మంచి కారణం కోసం పోరాటం చేయాలనే ఏకైక లక్ష్యమే తనను నిర్భయంగా ముందుకు నడిపించే శక్తి అని ఆయన వివరించారు. వాస్తవానికి అందరు డాక్టర్ల లా వీరూ 2010 వరకు మే 31 నాడు వరల్డ్ నో టుబాకో డే గా పాటించారు. కానీ ఇంత పెద్ద భూతంపై పోరాటానికి ఒక్క రోజు నో టుబాకో డే గా పాటిస్తే సరిపోదని, 2011 నుండీ మే 1 నుండీ 31 వరకూ అంటే పూర్తిగా మే నెల మొత్తాన్ని నో టుబాకో మంత్ గా ప్రకటించి అనేక క్యాంపులు నిర్వహిస్తూ ప్రజల్లో పొగాకు ఉత్పుత్తుల వాడకంపై పెద్ద ఎత్తున అవగాహన తీసుకురావాలని తపిస్తున్నారు. ప్రపంచంలో ఏ దేశంలోనైనా నో టుబాకో మంత్ పాటిస్తున్న డాక్టర్లు కానీ ప్రభుత్వాలు కానీ వున్నాయో లేవో తెలియదు కాని ఈ డాక్టర్ మాత్రం ప్రభుత్వాలు కూడా చేయలేని కార్యక్రమాలను భుజాన మోస్తూ మే నెల మొత్తాన్ని నో టుబాకో మంత్ గా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రభుత్వాలకే ప్రజల ఆరోగ్యం పట్ల చిత్తశుద్ధి వుంటే మొదటిగా చివరిగా చేయవలసింది, పొగాకు పంటను గంజా పంట వలే నిషేధించాలని కోరుతున్నారు. గత 20 సంవత్సరాలుగా వీరితో పాటు ఆరోగ్య శిబిరాలు అవగాహనా కార్యక్రమాల్లో డాక్టర్ ఓగూరి నాగేశ్వరరావు ఛారిటబుల్ ట్రస్ట్ కో-ఆర్డినేటర్ గా డాక్టర్ కుసుమ భోగరాజు సహకారం మరువలేనిదని డాక్టర్ ఓ.నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఈ డాక్టర్ ఆలోచన ఆశయం నెరవేరి పొగాకు పంటను ప్రభుత్వాలు నిషేదించాలని ఆశిద్దాం.

# అవధుల్లేని కళ

గోవిందుని అరవిందన్ సినిమాల్లోకి రాకముందు కార్టూనిస్టుగా పనిచేశారు. ఆయన కార్టూన్ స్ట్రిప్ 'చెరియం మనుష్యారుమ్ వలియ లోకవుమ్' (చిన్న మనుషులు పెద్ద ప్రపంచం) దశాబ్దానికి పైగా మలయాళ వారపత్రిక మాతభూమిలో వచ్చింది. దీన్ని ఆధారం చేసుకొనే తన మొదటి సినిమా 'ఉత్తరాయణం'కు(1974) శ్రీకారం చుట్టారు. అప్పటికే నాటకరంగంలో కూడా చేస్తున్న కషి ఆయన్ని చిత్రసీమలోకి అడుగుపెట్టేలా పురిగొల్పింది. స్వాతంత్ర్య సమర కాలంలో ఒక సాధారణ యువకుడి ద్వైదీ భావాలనూ, వేర్వేరు పోరాట మార్గాలనూ, కొందరు మనుషుల అవకాశవాదాన్నీ అతిసహజంగా చిత్రించిన ఈ సినిమా మలయాళ పరిశ్రమలో కొత్తగాలిలా వీచింది. అప్పుడప్పుడే మలయాళ పరిశ్రమ ఉత్తరాదిన వీస్తున్న సమాంతర సినిమా పవనాలకు పరిచయం అవుతోంది. ముమ్మందు జి.అరవిందన్‌గా సుప్రసిద్ధం కాబోతున్న గోవిందుని అరవిందన్(1935-1991) తర్వాతి సినిమాగా 'కాంచనసీత' ప్రారంభించారు. 1977లో వచ్చిన ఈ సినిమా చూస్తే గుప్పెడు మందితో, ఏ ఆర్భాటమూ హడావుడీ లేకుండా కూడా రామాయణాన్ని తెరకెక్కించవచ్చా అన్న సంభ్రమాశ్చర్యం కలుగుతుంది. తక్కువ మాటలు, శక్తిమంతమైన ప్రతీకలు, దశ్యబలంతో ఉత్తర రామాయణాన్ని ఒక వ్యక్తిగత కవితా అభివ్యక్తిగా మలిచారు. ఇంకా దీని విశేషం ఏమిటంటే తారలనూ, అలవాటుగా చూస్తున్న నునుపైన తెలుపు శరీరాలనూ పక్కనపెట్టి రాముడితో దగ్గరి సంబంధం ఉందని చెప్పుకొనే 'రామచెంచు' తెగవాళ్లతోనే ప్రధాన పాత్రలను పోషింపజేయడం! దీనివల్ల ఛాందసవాదుల నుంచి దైవదూషణ స్థాయి వ్యతిరేకతనూ ఎదుర్కొన్నారు. కానీ వెనక్కి తగ్గ లేదు. సినిమా పట్ల ఆయన దక్పథం అంత బలమైనది. అందువల్లే మలయాళంలో సమాంతర సినిమాకు దారిచూపిన మొదటి వరుస చిత్రంగా కాంచనసీత చరిత్ర కెక్కింది. ఈ సినిమా షూటింగ్ అవిభాజ్య ఆంధ్రప్రదేశ్‌లో జరగడంతో తెలుగువారికి కూడా దీంతో మరింత సంబంధం ఏర్పడింది. అరవిందన్ తర్వాతి సినిమా 1978లో వచ్చిన 'థంపు'. అంటే సర్కస్ డేరా. దీన్ని బ్లాక్ అండ్ వైట్‌లో తీయాలని పూనుకోవడానికి బహుశా జీవితపు నలుపూ తెలుపుల్నీ అత్యంత గాఢంగా చూపాలని కావొచ్చు. ఒక ఊరికి సర్కస్ వాళ్లు రావడంతో మొదలై, కొన్ని రోజులు చుట్టుపక్కల వాళ్లని ఊరించి, ఊగించి, తిరిగి ఏ ఆదరణా లేని దశకు చేరుకుని కొత్త ఊరిని వెతుక్కుంటూ పోయేదాకా కథ సాగుతుంది. ఏ కళకైనా అవధులు ఉన్నాయనీ, ఆకర్షణ ఎల్లవేళలా నిలిచేది కాదనీ చాటినట్టుగా ఉంటుంది. ఒక గొప్ప కళాకారుడు మాత్రమే కళకు పరిమితులు ఉన్నాయని గుర్తించగలడు. జీవిత రంగం నుంచి అందరమూ ఎప్పుడో ఒకప్పుడు నిష్క్రమించాల్సిన వాళ్లమేనన్న కఠోర సత్యాన్ని కూడా ఇది గుర్తు చేయొచ్చు. దాదాపుగా డాక్యుమెంటరీలా సాగే ఈ సినిమా సర్కస్ చూస్తున్న ప్రతి ఒక్కరి, ప్రతి ఒక్క హావభావాలను పట్టుకుంటుంది. మనుషుల మీద ఎంతో ప్రేమ ఉన్నవాళ్లు మాత్రమే ఇలాంటి సినిమాలు తీయగలరు. ఒక మనిషి మానసికంగా కుప్పగూలే పరిస్థితులు ఎలా వస్తాయన్నది చూపిన చిత్రం 'పోక్కు వెయిల్'(సాయంసంధ్య%--%1981). చాలా నెమ్మదైన కథనం. కానీ 'తీవ్రమైన నెమ్మదితనం' అది. అందులోంచే ఉద్వేగాన్ని ఉచ్చస్థాయికి తీసుకెళ్తారు. సినిమా అనేది గిమ్మిక్కు కాదంటారు అరవిందన్. దీనితో ఏకీభావం ఉన్నవాళ్లకు ఇది గొప్ప అనుభవాన్ని ఇవ్వగలుగుతుంది. స్త్రీ పురుష సంబంధాలూ, ఆకర్షణల్లోని సంక్లిష్టతనూ, తదుపరి పర్యవసనాలూ, పశ్చాత్తాపాలనూ ఎంతో సున్నితంగా ఆవిష్కరించిన 'చిదంబరం'(1985) ఆయన మాస్టర్‌పీస్. మొదటి సినిమా మినహా ఈ అన్నింటికీ ముమ్మందు మలయాళంలో మరో ప్రసిద్ధ దర్శకుడిగా అవతరించనున్న షాజీ ఎన్.కరుణ్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేయడం గమనార్హం. 56 ఏళ్ల వయసులోనే అర్ధాంతరంగా కన్నుమూసిన అరవిందన్ ఉన్ని, కుమ్మట్టి, ఎస్తప్పన్, వస్తుహార లాంటి సినిమాలు తీయడంతోపాటు ఆరో ఓరల్, పిరవి లాంటి చిత్రాలకు సంగీత దర్శకత్వమూ వహించారు. ప్రతి సినిమాకూ ఎప్పటికప్పుడు నెరేటివ్ శైలిని మార్చుకుంటూ ప్రతిదాన్నీ ఒక కొత్త ప్రయోగంగా చేయడం ఆయన ప్రత్యేకత. 'పాన్ ఇండియా', 'పాన్ వరల్డ్' లాంటి మాటలు కేవలం వ్యాపార లెక్కలు. నిలిచిపోయే సినిమాలకు అవి కొలమానం కాకపోవచ్చు. కానీ ఇప్పుడు దేశంలో సినిమా ప్రేమికులు అత్యంత ఆసక్తి ప్రదర్శిస్తున్న సినీ పరిశ్రమ ఏదైనా ఉందంటే, అది మలయాళ చిత్రసీమే. ఒక నిబద్ధతతో వచ్చిన చిత్రాల ఒరవడిని అద్దుకున్న జీవితపు వాస్తవికతా, కథను చూడబుద్ధేసేట్టుగా చెప్పడంలో కమర్షియల్ సినిమా సాధించిన ఒక వేగపు లయా... ఈ రెండింటినీ మేళవించుకొని ఇండియా మొత్తాన్నీ తమవైపు తిప్పుకొంటోంది. దాని వెనక అరవిందన్ లాంటి వారి స్ఫూర్తి విస్మరించలేనిది. ప్రతి ఏడాదీ ప్రపంచ సినిమా జీవులు ఎంతో ఆసక్తి కనబరిచే ప్రతిష్ఠాత్మక కాన్ ఫిలిం ఫెస్టివల్ ఫ్రాన్స్‌లో ముగిసింది. మే 17 నుంచి 28 వరకు జరిగిన 2022 సంవత్సరపు ఈ ఉత్సవం మిరుమిట్లు గొలిపే తారల మధ్య ఎంతో వైభవోపేతంగా జరిగింది. భారతదేశం తరఫున క్లాసిక్ విభాగంలో అక్కడ ప్రదర్శనకు నోచుకున్న సినిమాలు రెండే రెండు. ఒకటి, సత్యజిత్ రే 'ప్రతిద్వంది' కాగా, రెండవది జి. అరవిందన్ 'థంప్'. (కొత్త వెర్షన్‌లో థంపును థంప్‌గా మార్చారు.) రెండు నిరాడంబర సినిమాలు ఆ ఆర్భాటపు పండుగలో ప్రదర్శన జరగడం విరోధాభాసే కావొచ్చుగానీ అదే జీవితపు తమాషా కూడా!

# ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై విమర్శలు మానుకోండి.. అభివృద్ధిపై ధ్యాస పెట్టండి

**టీఆర్ఎస్ నాయకుల తీరును తప్పుపట్టినమండల కాంగ్రెస్ నాయకులు**



వికారాబాద్ బ్యూరో 30 మే ప్రజాపాలన : ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీపై విమర్శలు చేయడం మానుకొని మండలం అభివృద్ధిపై ధ్యాస పెట్టాలనీ టీఆర్ఎస్ మండల ప్రజా ప్రతినిధులకు కాంగ్రెస్ నాయకులు హితవు పలికారు. సోమవారం ధారూర్ మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడారు. మండల అభివృద్ధిని గాలికి వదిలేసి బెదిరింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పట్లోళ్ళ రఘువీరారెడ్డి ఎదుగుదలను చూసి ఓర్వలేక విమర్శలకు దిగుతున్నారని దెప్పిపొడిచారు. ప్రజలను మభ్యపెట్టి రెండుసార్లు అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ పార్టీ ప్రజలను పట్టించుకోవడం లేదని సంక్షేమ పథకాలు ప్రజలకు ఏమాత్రం అందడం లేదని ధ్వజమెత్తారు. గతంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ వచ్చిన విషయాన్ని టీఆర్ఎస్ నాయకులు మరువరాదని గుర్తు చేశారు. టీఆర్ఎస్ పార్టీలో మూడు గ్రూపులున్నాయని వాళ్ళు తలో దారిలో వెళుతున్నారని స్పష్టం చేశారు. మండలంలో అభివృద్ధి పడకేసిందని కాంగ్రెస్ పార్టీలో మాత్రం ఎలాంటి గ్రూపులు లేవని అందరూ ఏకతాటిపై ముందుకెళు _న్నామని వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో మండలం నుంచి భారీ మెజార్టీని కాంగ్రెస్ పార్టీకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ రాములు నాయకులు బుజ్జయ్య గౌడ్ బాబా ఖాన్ విజయభాస్కర్ రెడ్డి రాజేందర్ చెన్నారెడ్డి లింగంపల్లి అశోక్ ముదిరాజ్ మల్లారెడ్డి బాల వర్ధన్ రెడ్డి కల్వ కిరణ్ మల్లేశం బాబుమియా ఆగమయ్య లాల్ మహమ్మద్ నిజాముద్దీన్ విజయ్ యాదయ్య సిద్ధూ రమేష్ ముజ్జు వినయ్ యాదవ్ బాలకృష్ణ కుమ్మరి రాము భూపాల్ మాణిక్యం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్సిడీతో పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ..

**సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి..**



తల్లాడ, మే 30 (ప్రజాపాలన న్యూస్): రైతులు పచ్చిరొట్ట విత్తనాలు సద్వినియోగం చేసుకోవాలని కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి అన్నారు. సోమవారం కుర్నవల్లి సొసైటీలో రైతులకు ఆయన జీలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సబ్సిడీపై రైతులకు 30 కేజీల జీ తెలుగు ప్యాకెట్ ను 665 రూపాయలకు అందిస్తుందన్నారు. ఒక రైతుకు 1898 రూపాయల సబ్సిడీ ఇస్తుందన్నారు. రైతులు పొలంలో జిలుగులు వేయడం ద్వారా మంచి బలం వస్తుందన్నారు. సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సహకారంతో రైతులందరికీ సబ్సిడీ విత్తనాలు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పోతరాజు వెంకటయ్య, ఐలూరు శివారెడ్డి, ఒగ్గు నరసింహారెడ్డి, ఎర్రమల రఘురామ్ రెడ్డి, పాల్గొన్నారు.

# తెరాస తోనే అభివృద్ధి



మంచిర్యాల టౌన్, మే 30, ప్రజాపాలన : తెలంగాణ రాష్ట్ర సమితి తోనే అభివృద్ధి జరిగిందిని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడారు. మంచిర్యాల జిల్లా అభివృద్ధి నీ చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు అసత్యపు ప్రచారాలు చేస్తున్నాడని విమర్శించారు. మంచిర్యాల జిల్లాలో 500 కోట్ల రూపాయ లతో మెడికల్ కాలేజీ, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్, రైల్వే అండర్ బ్రిడ్జి, సింగరేణి ప్రాంతంలో పట్టాల పంపిణీ ఇలా ఎన్నో అభివృద్ధి కార్యక్రమలు చేపట్టినట్లు తెలిపారు .మేము అభివృద్ధి వైపు ఉంటే మాజీ ఎమ్మెల్సీ ప్రేమ్ సాగర్ రావు దోపిడి కబ్జాల వైపు నిలబడ్డాడని విమర్శించారు. తనపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, తెరాస నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 4న జరిగే మహాజన జిల్లా సదస్సును జయప్రదం చేయండి



భద్రాద్రి కొత్త గూడెం(ప్రజాపాలన బ్యూరో)భద్రాద్రి కొత్త గూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని ఎస్ ఆర్ కాలనీ నందు సోమవారం మహాజన సోషలిస్టు పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమక నరేష్ కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం ఉద్దేశించి యం ఎస్పీ జిల్లా నాయకులు అలవాల రాజా పెరియార్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో దొరల పాలన కొనసాగుతుందని,ముఖ్యమంత్రి కేసీఆర్ తన7 ఏళ్ల పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ను పాలనలో నమ్మించి మోసం చేశారని,ఆత్మగౌరవ పాలన కోరుకున్న తెలంగాణ ప్రజలను బానిసలు గా చూస్తూ హక్కులు లేని,వాటా లేని, ఉద్యోగాలు లేని,రాజరిక వ్యవస్థ నడిపిస్తున్నారని,దొరల పాలన అంతమొందించాలంటే మహాజన సోషలిస్టు పార్టీని ఆదరించాలని,మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ తెలుగు రాష్ట్రాల్లో ఎటువంటి ఆర్థిక బలం అంగ బలం రాజకీయ బలం లేకుండానే సమస్త కులాలకు కులమత బేధాలు లేకుండా సంక్షేమ పథకాలను సాధించిపెట్టిన ఘనత ఉన్నదని అన్నారు.తెలంగాణలోని 90 శాతం ప్రతి ఇండ్లల్లో మందకృష్ణ మాదిగ ను సాధించిన ఫలితాలే ఉన్నాయని,ఆరోగ్యశ్రీ ,వికలాంగుల,వృద్ధులు, వితంతువుల పెన్షన్, బియ్యం కోటా పెంపు,ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ,ఎస్సీ ఎస్టీల ప్రమోషన్లలో రిజర్వేషన్లు,ప్రతి ఇంట్లో అందుతున్నాయని గుర్తు చేశారు.మహా జనుల రాజ్యాధికార ఆకాంక్ష లో భాగంగా జూన్ 4న మహాజన జిల్లా సదస్సు నిర్వహించడం జరుగుతుందని,ఈ జిల్లా సదస్సుకు ముఖ్యఅతిథిగా మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షులు తీగల ప్రదీప్ గౌడ్ హాజరవుతున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం జయప్రదం కోసం మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా,మండల,నాయకత్వం సకాలంలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ నాయకులు బొక్క రాంబాబు,బి సత్యనారాయణ,మహాజన మహిళా సమాఖ్య జిల్లా అధికార ప్రతినిధి ఇల్లందుల హేమలత,కళ్యాణి,పార్వతి,రాఘవులు,నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా గిన్నిస్ రికార్డు గ్రహితకు పద్మశాలి సంఘం సన్మానం



జగిత్యాల, మే 30 (ప్రజాపాలన ప్రతినిధి): జిల్లా కేంద్రానికి చెందిన సూక్ష్మ కళాకారుడు గుర్రం దయాకర్ అతి చిన్న సైజ్ లో ఎలుకల బోను సృష్టించి గిన్నిస్ బుక్ లో చోటుదక్కించుకున్నాడు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణ పద్మశాలి సేవా సంఘం సభ్యులు గుర్రం దయాకర్ ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్, కౌన్సిలర్ గంగా సాగర్, తెరాస నాయకులు భోగ ప్రవీణ్, భోగ రాజు, అడెపు రాజేష్, గణేష్, కొక్కుల రాజేష్, భోగ, శ్రీనివాస్, అరవింద్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# 24 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు:డా. ఎమ్మెల్యే సంజయ్

జగిత్యాల, మే 29 ( ప్రజాపాలన ప్రతినిధి): పట్టణం పావని కంటి ఆసుపత్రి లో అపి, రోటరీ క్లబ్ సహకారం తో జిల్లా కి చెందిన 24 మంది నిరుపేదలకు ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించి, ఉచితంగా మందులు, కంటి అద్దాలు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో అపి రోటరీ క్లబ్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, టివి సూర్యం, కొత్త ప్రతాప్, జిల్లా ఆర్టీఏ మెంబర్ సుధాకర్ రావు, జెడ్పీటీసీ మనోహర్ రెడ్డి, కౌన్సిలర్ లు క్యాదాసు నవీన్, కోరే గంగమల్లు,వైస్ ఎంపీపీ సురేందర్, సర్పంచ్ లక్ష్మణ్ రావు, నాయకులు భోగ ప్రవీణ్, హరీష్, రాము, డా.విజయ్, డా.స్వప్న, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాజ్ కుమార్ పాండే కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ అన్ని విధాల ఆదుకుంటుంది

**ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ గుల్లపల్లి ఆనంద్**



బెల్లంపల్లి మే 30 ప్రజా పాలన ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, రాజ్ కుమార్ పాండే, హఠాన్మరణం పార్టీకి, అతని కుటుంబానికి తీరని లోటని ఆదిలాబాద్ పార్లమెంటు నియోజక వర్గ ఇంచార్జ్ గుల్లపల్లి ఆనంద్ అన్నారు. సోమవారం బెల్లంపల్లి లోని రాజ్ కుమార్ పాండే ఇంటికి వచ్చిన ఆయన, రాజ్ కుమార్ పాండే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కలిపించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి ఎనలేని సేవలు చేసిన రాజ్ కుమార్ పాండే, కుటుంబాన్ని తెలుగుదేశం పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుందని, పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడికి పార్టీ పరంగా ఇప్పటికే తెలియపరచామని, మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పెరుగు ఆత్మరాం, సంతోష్, అమనుల్లా ఖాన్, తదితర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కోవిడ్ తో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఆర్థిక సహాయం

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ నిఖిల**




వికారాబాద్ బ్యూరో 30 మే ప్రజాపాలన : కోవిడ్ – 19 మహమ్మారి కారణంగా తల్లి తండ్రులను కోల్పోయిన పిల్లలకు మద్దతుగా కేంద్ర ప్రభుత్వం అనాథలైన ఆయా పిల్లలకు ప్రధాన మంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లా కలెక్టర్ లతో ప్రధాని నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సోమవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ను జిల్లా కలెక్టర్ నిఖిల కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలు నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, కోవిడ్ కారణంగా తల్లి తండ్రులను కోల్పోయిన అనాథ పిల్లలకు ప్రధాన మంత్రి సహాయ నిధి ద్వారా హెల్త్ కార్డులు, స్కాలర్ షిప్పులు, పాస్ బుక్కులను కలెక్టర్ పిల్లలకు అందజేశారు. బాధిత పిల్లలకు 18 ఏండ్లు నిండే వరకు వారి పేరున రూ.10 లక్షలు బ్యాంకులో డిపాజిట్ చేయడం జరుగుతుందన్నారు. 18 నుండి 23 ఏండ్లు మధ్యలో ఆ డిపాజిట్ పై వచ్చే వడ్డీని వారికి ఆర్థిక సహాయంగా అందించడం జరుగుతుందన్నారు. 23 ఏండ్లు పూర్తిగా నిండిన తర్వాత మొత్తం రూ. 10 లక్షలు పూర్తిగా బాధితులకు అందించడం జరుగుతుందని తెలియజేసినారు. ఈ సందర్బంగా పంపిణీ కార్యక్రమాన్ని ప్రధాని నరేంద్ర మోడీ దేశ వ్యాప్తంగా ఈరోజు ప్రారంభించారు. ఇందులో భాగంగా మన వికారాబాద్ జిల్లాలో అనాథలైన 15 మంది పిల్లలకు జిల్లా కలెక్టర్ నిఖిల చేతుల మీదుగా హెల్త్ కార్డ్స్, స్కాలర్ షిప్, పాస్ బుక్ లను అందజేయడం జరిగింది. పిల్లలు అందరికి రెసిడెన్సియల్ పాఠశాలల్లో అడ్మిషన్లు ఇప్పించి మంచి విద్యను అందించడం జరుగుతుందన్నారు. ఆర్థిక సహాయం మీ ఉజ్వల భవిష్యత్తుకు ఉపయోగ పడుతుందని, అదేవిధంగా మీరు చదివే పైచదువులకు ఈ స్కీమ్ మిమ్మల్ని కాపాడుతుందని తెలియజేయడం జరిగింది. మీరు 23 సంవత్సరాలు వచ్చేసరికి ఈ పది లక్షల రూపాయలు ప్రీమియం మొత్తం మీకు అందుతుందని కావున మీరు ఎలాంటి ఇబ్బందులు పడకుండా పై చదువులు కొనసాగించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జిల్లారెవిన్యూ డివిజన్ అధికారి విజయ లక్ష్మి, మహిళా శిశ సంక్షేమ శాఖ అధికారి లలిత కుమారి, సిడబ్ల్యుసి చైర్ పర్సన్ వెంకటేష్, ఆర్ బి కోఆర్డినేటర్ శ్రీ లక్ష్మి, డి సి పి యు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకోని మున్సిపాలిటీ: బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్



మంచిర్యాల టౌన్, మే 30, ప్రజాపాలన : అభివృద్ధికి నోచుకోని మంచిర్యాల మున్సిపాలిటీ, పూర్తిగా కుంటుపడింది అని అన్నారు. మంచిర్యాల మున్సిపాలిటీకి ఒక్క శాశ్వత డంపింగ్ యార్డ్, స్మశాన వాటికలు నిర్మించడం లో మన ఎమ్మెల్యే పూర్తిగా విఫలం చెందారని. సోమవారం రోజున మంచిర్యాల పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో బిజెపి మంచిర్యాల పట్టణ అధ్యక్షులు వంగపల్లి వెంకటేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించిన మంచిర్యాల పట్టణ కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంచిర్యాల మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యల పై పోరాటం, గత ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీన్నీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోదీ 8 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కేంద్ర పార్టీ పిలుపు మేరకు చేపట్టాల్సిన కార్యక్రమాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి పురుషోత్తం , రజినిష్ జైన్, రెకందర్ వాణి, మాసు రజిని, బియ్యాల సతీష్ రావు, జోగుల శ్రీదేవి, బొద్దున మల్లేష్, బొడకుంట ప్రభ, గాజుల ప్రభాకర్, బుద్ధరపు రాజమౌళి, ముదాం మల్లేష్, నాగుల రాజన్న, పూదరి రమేష్, చిప్పరి రాజా మల్లయ్య, కుదురుపాక గంగన్న, పచ్చ వెంకటేశ్వర్లు, మెరెడికొండ శ్రీనివాస్, గుర్రాల లావణ్య, పచ్చ స్వప్న రాణి, పిరిసింగుల వాణి శ్రీ, ముదారి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# మత విద్వేషాలు రెచ్చ గొట్టొద్దు

**జిల్లా వక్ఫ్ బోర్డు మెంబర్ ఎజాస్ అఫ్రిది**



వికారాబాద్ బ్యూరో 30 మే ప్రజాపాలన : రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్ 14,15, 19, 21, 25, 26, 27 ప్రకారం దేశంలో నివసిస్తున్న మైనార్టీ -ముస్లింలకు చెందిన పవిత్ర మజీద్ లను ధ్వంసం చేస్తామనడం హేయమైన చర్య అని వికారాబాద్ జిల్లా వక్ఫ్ బోర్డు మెంబర్ ఎజాస్ అఫ్రిది ఘాటుగా స్పందించారు. మైనారిటీ రిజర్వేషన్లు– ఉర్దూ భాషలను తొలగిస్తామని బహిరంగ ప్రకటన చేసి ముస్లింల మనోభావాలను కించపరిచే విధంగా మతవిద్వేషాలు రెచ్చగొడుతున్న కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు–తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగా–జమునా తెహజీబ్ కు ఆటంకం కలుగకుండా రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడాలని డి.ఎస్.పీ వికారాబాద్ డివిజన్, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ వికారాబాద్ కు వినతి పత్రం అందజేశామని పేర్కొన్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో మైనార్టీ వెల్ఫేర్ డెవలప్మెంట్ అసోసియేషన్ ఆఫ్ వికారాబాద్ ప్రెసిడెంట్ మరియు జిల్లా వక్ఫ్ బోర్డ్ మెంబర్ ఏజాజ్ అఫ్రిది, కో– ఆప్షన్ మెంబర్ అఫ్జల్ షకీల్, ఎం. ఐ. ఎం నాయకులు అలీమ్, షరీఫ్, ఎండీ మజార్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

# శిక్షణను సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో ఉద్యోగాలు పొందాలి:ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



బెల్లంపల్లి మే 30 ప్రజా పాలన ప్రతినిధి: నిరుద్యోగులుగా ఉన్న మీరందరూ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని అధిక సంఖ్యలో ఉద్యోగాలు పొందాలని, బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. సోమవారం నిరుద్యోగ యువతి, యువకులకు, ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా శిక్షణార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు పొందడానికి, ఎలా ప్రయత్నించాలి, ఎలాంటి అంశాలపైన చదవాలి, ఉద్యోగం పొందే లక్ష్యాన్ని ఎలా చేరుకోవాలి, అనే అంశాల పై దిశానిర్దేశం చేశారు. అనంతరం శిక్షణ పొందుతున్న యువతీ, యువకులకు, ఎమ్మెల్యే చిన్నయ్య, ఆయన సతీమణి జయతార, కూతురు నిహారిక, స్వయంగా భోజనాలు వడ్డించి వారితో పాటే కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుదర్శన్ , కౌన్సిలర్లు రమేష్ , సురేష్ , అఫ్సర్ , రాము నాయక్ , కో ఆప్షన్ సభ్యుడు వెంకటేష్ , ఇతర ప్రజాప్రతినిధులు, నియోజకవర్గ టిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు మహేష్ గౌడ్ , పట్టణ పార్టీ యువజన అధ్యక్షుడు సన్నీబాబు , నాయకులు భీమగౌడ్ , శ్రావణ్ , శ్రీనివాస్ , వెంకటేష్ , అభినవ సంతోష్ , తదితరులు పాల్గొన్నారు .

# అదిలాబాద్ నుంచి ఒంగోలు బస్సు ప్రారంభం




జన్నారం రూరల్, మే 30, ప్రజాపాలన: టిఎస్ ఆర్టీసి ప్రయాణికుల సౌకర్యార్థం అదిలాబాద్ నుంచి ఒంగోలు వరకు ప్రతి రోజు జన్నారం బస్ స్టాండ్ నుంచి ఏడు గంటల నాలుపై నిమిషాలకు సూపర్ లాగ్జారీ బస్సు సర్వీసు అదివారం ప్రారంభించారు, అదిలాబాద్ డిపో సూపర్ లాగ్జారీ బస్సు వయా:– గుడిహత్నూర్, ఉట్నూర్ జన్నారం బస్ స్టాండ్ రాత్రి 7: 30 నిమిలకు చేరుకుంటుంది కావున మండల ప్రజలు సద్వినియోగము చేసుకోవాలి, లక్షిటిపేట్, కరీంనగర్, వరంగల్, విజయవాడ, ఒంగోలు వరకు వేల్లే ప్రయాణికులకు చేరవేయానైనది, అదేవిధంగా టిఎస్ ఆర్టీసి కార్గో పర్సల్ ప్రయాణికులు ఉపయ్యెగించుకోగలరు,

# పట్లోళ్ళ వెంకట్ రెడ్డి ఖాతాలో రూ.18.52 కోట్లు జమ



వికారాబాద్ బ్యూరో 30 మే ప్రజాపాలన : పట్లోళ్ళ వెంకట్ రెడ్డి హెచ్ డిఎఫ్ సి బ్యాంకు ఖాతాలో ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 18.52 కోట్ల రూపాయలు జమ అయ్యాయి. తన ఖాతాలోని బ్యాలెన్స్ చెక్ చేసుకుని షాక్‌కు గురయ్యాడు. వెంటనే బ్యాంకు అధికారులకు సమాచారం ఇచ్చి అప్రమత్తం చేశాడు. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా కేంద్రంలో నివసించే పట్లోళ్ళ వెంకట్ రెడ్డి జిల్లా కేంద్రంలో సెవెన్ హిల్స్ మొబైల్ షాప్ నడుపుతుంటాడు. అయితే వికారాబాద్ బ్రాంచ్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు నుంచి ఇతడి ఖాతాలో ఒక్కసారిగా 18 కోట్ల 52 లక్షల రూపాయలు జమ కావడంతో ఆశ్చర్యానికి గురయ్యాడు. ఇన్ని కోట్ల రూపాయలు తనకు ఎక్కడి నుంచి వచ్చాయి అని వాకబు చేశాడు. పొరపాటున బ్యాంకు నుంచి తన ఖాతాలోకి వచ్చి ఉంటాయని అనుమానించిన వెంకట్ రెడ్డి వెంటనే బ్యాంకు అధికారులకు విషయం తెలిపారు. బ్యాంకు అధికారులు వెంటనే వెంకట్ రెడ్డి బ్యాంకు ఖాతాను ఫ్రీజ్ చేశారు. దీనిపై వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తన ఖాతాలో ఆ డబ్బులు ఎలా పడ్డాయో తెలియదన్నారు. బ్యాంకు అధికారులు అకౌంట్ ఫ్రీజ్ చేయడంతో ఎటువంటి లావాదేవీలు జరగకపోవడంతో తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. తమిళనాడులోని చెన్నైలో కూడా తాజాగా ఇలాంటి ఘటనే జరిగింది. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు త్యాగరాయనగర్ బ్రాంచ్‌కు చెందిన వంద మంది ఖాతాల్లో రూ.13 కోట్ల చొప్పున డబ్బు డిపాజిట్ అయ్యింది. దీంతో విషయం తెలిసి అందరూ బ్యాంకులకు పరుగులు తీశారు. ఎంటీఎంల్లో క్యూలు కట్టారు. సాంకేతిక కారణాలతో కోట్లాది రూపాయలు డిపాజిట్ అయి ఉంటాయని అనుమానించి ఆ అకౌంట్స్ ఫ్రీజ్ చేయడంతో కష్టమర్లు అవాక్కయ్యారు.

# పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కష్టపడి పని చేయాలి

**బిజెపి నాయకులు ఆరు ముళ్ళ పోషం, మున్నా రాజ్ సిసోడియా**



బెల్లంపల్లి మే 30 ప్రజా పాలన ప్రతినిధి: రానున్న రోజుల్లో భారతీయ జనతా పార్టీని పట్టణంలోని గడపగడపకు తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి, ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని బిజెపి బెల్లంపల్లి పట్టణ ఇంచార్జ్ మున్నరాజ్ సిసోడియా, సీనియర్ నాయకులు ఆరు ముళ్ళ పోశం అన్నారు. ఆదివారం సాయంత్రం బిజెపి బెల్లంపల్లి పట్టణ కార్యవర్గ సమావేశం పట్టణ అధ్యక్షుడు కోడి రమేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు, వచ్చే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి గెలుపే ధ్యేయంగా, ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని, ఇప్పటి నుండే పార్టీ కార్యక్రమాలను, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను, ప్రతి గడపగడపకు తీసుకుపోయి, ప్రచారం నిర్వహించాలని కార్యకర్తలకు నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బుర్రేడ్ల కేశవరెడ్డి, జిల్లా కార్యదర్శి మాసు రజిని, పట్టణ ప్రధాన కార్యదర్శి రాచర్ల సంతోష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు సబ్బని రాజనర్సు, సీనియర్ నాయకులు రేవెల్లి రాజలింగు, జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్, పట్టణ ఉపాధ్యక్షులు మేకల రాజశేఖర్, కాసర్ల యాదగిరి, ముడిమడుగుల శ్రీనివాస్, గాన్ల మహేష్, గోమాస కమల, కల్లేపల్లి నవీన్, ఎరుకల నర్సింగ్, దార కళ్యాణి, పీక లక్ష్మణ్ , మైనార్టీ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎండీ అంజద్, నామాల చింటు, కనకం విజయ్ , బసవరాజు శ్యామ్, బి సి మోర్చా పట్టణ ఉపాధ్యక్షులు జీదుల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల కమిటీ ఎన్నిక



ఇబ్రహీంపట్నం మే 30 ప్రజాపాలన ప్రతినిధి : పోల్కంపల్లి గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ వేయడం జరిగింది ఈ కమిటీకి ముఖ్య అతిథులుగా సి ఐ టి యు ఇబ్రహీంపట్నం మండల కమిటీ సభ్యులు చెరుకూరు నరసింహ హాజరయ్యారు నరసింహ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఈ ఎస్ ఐ ఇన్సూరెన్స్ పిఎఫ్ ఉన్న సంక్షేమ పథకాలు అందే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ నూతన కమిటీ ద్వారా గ్రామంలో ఉన్న ప్రతి కార్మికుడు యూనియన్ కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని కార్మికుల అందర్నీ కోరారు. ప్రమాదవశాత్తు భీమా వర్తించే విధంగా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రతి గ్రామంలో కమిటీ ఏర్పాటు చేసుకునే విధంగా ప్రతి ఒక్క కార్మికుడు కృషి చేయాలని నరసింహ తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షులుగా భతెప్పు బిక్షపతి ఉపాధ్యక్షులుగా కంబాలపల్లి శ్రీనివాస్ కావాలి నరసింహ కార్యదర్శిగా కావలి బాలరాజు సహాయ కార్యదర్శులు గా పంది దనేశ్వర్ కట్టెల యాదగిరి గారిని ఎన్నుకోవడం జరిగింది దీనితోపాటు 50 మంది భవననిర్మాణ కార్మిక సంఘం కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తామంటున్న జెడ్పిటిసి నిత్య నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మే 30 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల్ బండ లేమూర్ మరియు చెన్నారెడ్డి గూడ గ్రామంలో మన ఊరు మన బడి కార్యక్రమం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మంచాల జెడ్ పి టి సి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి , చెన్నారెడ్డి గూడ పాఠశాల అభివృద్ధిలో భాగంగా జిల్లా పరిషత్ నీధుల నుండి 75 వేల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలోని రన్నింగ్ వాటర్ మరియు టాయిలెట్స్ పనులకు ఈరోజు ప్రోసిడింగ్ ను అందజేశారు, ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి ని గ్రామస్తులు ,పాఠశాల కమిటీ సభ్యులందరూ ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఎంపీపీ నర్మద, బండ లేమూర్ సర్పంచ్ మంగ శ్రీనివాస్ నాయక్,చెన్నారెడ్డి గూడ సర్పంచ్ కిషన్ నాయక్, ఉపసర్పచ్ లు సొంతోష సత్యం, పరమెష్,ఎంపిటిసి లు మధు సుధన్ రెడ్డి,పరంగా, వార్డు మెంబర్లు జనార్ధన్,,ఆరుట్ల ఉప సర్పంచ్ జంగయ్య గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ జెనిగా వెంకటేష యాదవ్,బండ లేమూర్ చైర్మెన్ మునిరజు,వైస్ చైర్మన్ వెంకటమ్మ,చెన్నారెడ్డి గూడ హై స్కూల్ చైర్మెన్ స్కై లాబ్,పేమరి స్కూల్ ఎస్ఎంసి చైర్మెన్ శ్రీనివాస్,చెన్నారెడ్డి గూడ నాయకులు వంగల కృష్ణ,పెంటయ్యా, బగ్గరములు,రాములు, లాష్మణ,రాములు, అధికారులు ఎంపిడిఓ శ్రీనివాస్, ఎం ఈ ఓ వెంకటరెడ్డి, ఏ ఇ సాయి నాథ్ గౌడ్, పంచాయతీ సెక్రటరీ రాజ్య లక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,ప్రిన్సిపల్ లు రాములు నాయక్, నర్సింహ,శ్రీకాంత్, ఎమ్మెన్నార్ యువసేన టీమ్ సభ్యులు ,గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# "5 వ పల్లె ప్రగతి కార్యక్రమానికి ముందస్తు సమావేశం ఏర్పాటు చేసిన ఎంపీపీ"



అశ్వారావుపేట( ప్రజాపాలన ప్రతినిధి) సోమవారం రోజు అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు అశ్వారావుపేట మండల సర్పంచ్ లు, సెక్రెటరీ గార్లతో అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జల్లిపల్లి శ్రీరామమూర్తి అధ్యక్షతన మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖరావు తలపెట్టిన 5వ విడత పల్లె ప్రగతి కార్యక్రమం గురుంచి, అలాగే ప్రతి గ్రామంలో విద్యార్థులు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ ఏర్పాటు కొరకు ముందస్తు గా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు జల్లిపల్లి శ్రీరామమూర్తి మాట్లాడుతూ మన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు తలపెట్టిన హారిత హారం, పల్లె ప్రగతి, పల్లె ప్రకృతి వనం ఇలా ప్రతి పల్లే పచ్చగా వుండాలనే ఉద్దేశంతో మన గ్రామాలలో నిర్వహించే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాం, అలాగే మన మండలంలో మొత్తం 75 క్రీడా మైదానాలు సెలెక్ట్ అయ్యాయని వాటిని కేటాయించిన ప్రదేశాలలో త్వరగా పూర్తీ చేయాలనీ, అలానే ఈ సారి కూడా అలాగే పల్లె ప్రగతి కార్యక్రమన్ని కూడా తెలంగాణ రాష్ట్రంలో నే నంబర్ వన్ స్థానం మన మండలానికి వచ్చేలా ప్రతి ఒక్కరూ కష్టపడి మంచి పేరు తేవాలని,మన గ్రామాలలో వున్న సమస్యలను గుర్తించి వెంటనే సంబధిత అధికారులకు తెలియజేయాలని, అలాగే ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకొని గ్రామాలలో వున్న సమస్యలను తీర్చే విధంగా ఈ పల్లె ప్రగతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిన్నం శెట్టి వరలక్ష్మి, సర్పంచ్ లు,యండీఓ విద్యాధర రావు,యంపీఓ సీత రామరాజు,యంఆర్వో చల్లా ప్రసాద్, సెక్రెటరీ లు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | | | |
|---|---|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | - | చేవెళ్ల | - | 9849526878 |
| నరోత్తమ్‌రెడ్డి | - | మేడిపల్లి | - | 9346970159 |
| వెంకటచారి | - | మందమర్రి | - | 9440868581 |
| వెంకటస్వామి | - | మంచిర్యాల | - | 9515048103 |
| ఎం. గైబులు | - | వికారాబాద్ | - | 9704570475 |
| టి.రాంబాబు | - | శేర్లింగంపల్లి | - | 6301925113 |
| సత్య కిషోర్ | - | అమీర్‌పేట | - | 6309723472 |
| బోడ మనోహర్ నంద | - | కరీంనగర్ | - | 9492927684 |
| రాజేందర్ ప్రసాద్ | - | ఖమ్మం | - | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | - | మధిర | - | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | - | పాలేరు | - | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | - | మయూర్ సెంటర్ | - | 9160400339 |
| మాలేడు నరేందర్ | - | ఖమ్మం రూరల్ | - | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | - | ఖమ్మం టౌన్ | - | 9948327333 |
| పసుపులేటి ఈశ్వర్‌తేజ | - | మధిర రూరల్ | - | 6305269141 |
| ఆర్.శ్రీనివాస్ | - | ఎర్రుపాలెం మండలం | - | 8501020885 |
| బుక్యా.శ్రీను | - | బోనకల్ | - | 8688810293 |
| సి.మల్లేష్ | - | ఇబ్రహీపట్నం | - | 9618028334 |
| సాయికృష్ణ | - | వైరా | - | 9951486635 |
| దుంపాల రాజేష్ | - | మేడ్చల్ | - | 9848236015 |
| వై.నర్సింహులు | - | తాండూరు | - | 7207677049 |
| డి.ప్రవీణ్ కుమార్ | - | కొడంగల్ | - | 9866027635 |
| టి.సురేష్ చారీ | - | ఆసిఫాబాద్ | - | 9000983108 |
| డి.భాస్కర్ | - | బెల్లంపల్లి | - | 9440018863 |
| ఐ.నర్సింహయ్య | - | జన్నారం రూరల్ | - | 9493314399 |
| గొట్టె సురేందర్ | - | మంచిర్యాల టౌన్ | - | 9248528680 |
| కోట శివకుమార్ | - | లక్సెట్టపేట | - | 9849451367 |


# ఐక్య పోరాటాల ద్వారానే కార్మిక సమస్యలు పరిష్కారం

**డి.కిషన్ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు**



ఇబ్రహీంపట్నం మే ప్రజాపాలన ప్రతినిధి : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక,ప్రజా వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాల ద్వారానే ప్రతిఘటించాలని సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్ అన్నారు. సిఐటియు 52వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని తుర్కయంజాల్ చౌరస్తాలో కార్మికులతో కలిసి సిఐటియు జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ 1970 వ సంవత్సరం మే 30 వ తేదీన బీటీ రణదివే అధ్యక్షులుగా, పి రామ్మూర్తి ప్రధాన కార్యదర్శిగా ఐక్యత పోరాటం అనే నినాదంతో ఏర్పడిందని అన్నారు. గత 52 సంవత్సరాల నుండి ఈ దేశంలో ఉన్న కార్మిక వర్గానికి పండగ నిలబడుతూ వారి హక్కుల కోసం పోరాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ కార్మికుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తుందని, తద్వారానే దేశంలోనే అత్యంత పెద్ద కార్మిక సంఘంగా ఎదిగిందని అన్నారు. ఇటీవల కాలంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను హక్కులను కాలరాస్తూ 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మారుస్తూ పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెట్టిందని అలాంటి కార్మిక వ్యతిరేక బిల్లులను తిప్పికొట్టేందుకు కార్మికులంతా ఐక్య పోరాటాలు ద్వారా ప్రతిఘటన ఉద్యమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు గుర్రం జంగయ్య,యం.జే ప్రకాష్ కరత్, లింగారెడ్డి, రాములు, రాజు, యాదగిరి, చెన్నారెడ్డి, వెంకట్ రెడ్డి, పాల్గొన్నారు.

# నాగపూర్ అమరావతి హై వే నుండి ఎక్సిట్ కల్పించాలి



ఎర్రుపాలెం మే 30 ప్రజా పాలన ప్రతినిధి: మండలం పరిధిలో సోమవారం నాడు ప్రఖ్యాత పుణ్యక్షేత్రం జమలాపురం కు నూతనంగా నిర్మిస్తున్న నాగపూర్ అమరావతి హై వే నుండి ఎక్సిట్ కల్పించాలని ఎర్రుపాలెం మండల బీజేపీ నాయకులు జమలాపురం గ్రామస్థులు చేసిన విజ్ఞప్తిని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ లు కేంద్ర పర్యాటక సాంస్కృతిక ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో సానుకూలంగా స్పందించిన కిషన్ రెడ్డి జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ దృష్టి కి తీసుకెళ్లారు. ఎక్సిట్ ఇస్తే రెండు తెలుగు రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో జమలాపురం వచ్చే భక్తులకు సౌకర్యం గా ఉంటుంది అనే విషయాన్ని కిషన్ దృష్టికి తీసుకొచ్చామని శ్రీధర్ రెడ్డి తెలియచేసారు.

# ఉత్తమ వైద్య సేవలకు ఐఎస్ఓ గుర్తింపు

**రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద్ పటేల్**




వికారాబాద్ బ్యూరో 30 మే ప్రజాపాలన : గత పది సంవత్సరాల నుండి చిన్న పిల్లలకు అత్యుత్తమ ప్రమాణాలతో వైద్య సేవలు అందిస్తున్న శ్రీ బాలాజీ క్లినిక్ ఐఎన్ఓ ( ఇంటర్నేషనల్ స్టాండర్డ్ ఆర్గనైజేషన్ ) గుర్తింపు లభించడం అభినందనీయమని రాష్ట్ర బీసీ కమిషన్ మెంబర్ శుభప్రద్ పటేల్ కొనియాడారు. సోమవారం జిల్లా కేంద్రంలోని శ్రీ బాలాజీ క్లినిక్ ప్రాంగణంలో ఆసుపత్రి వ్యవస్థాపకులు పిల్లల వైద్య నిపుణులు కీస్వే సందీప్ కు రాష్ట్ర బిసి కమీషన్ సభ్యులు శుభప్రద్ పటేల్ ఐఎస్ఓ ప్రమాణ పత్రం, మైక్రోబైయోమి అండ్ ది గట్ మైలూ సర్టిఫికెట్ కోర్సు పూర్తి చేసిన ధృవపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుముందు ఇంకా మంచి వైద్య సేవలు అందించి పురోగతి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేసీఆర్ సేవాదళ్ అధ్యక్షుడు బోరెడ్డి రవీందర్ రెడ్డి, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి దత్తు, శ్రీనివాస్, శాంత్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది క్రాంతి కుమార్, పవన్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# పల్లపోతు గుర్నాథం వర్ధంతి కి ప్రముఖులు నివాళులు



మధిర మే 30 ప్రజా పాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం నాడు ఆజాద్ రోడ్ లో మధిర సేవా సమితి అధ్యక్షులు పల్లపోతు ప్రసాదరావు తండ్రి పల్లపోతు గురునాథం ప్రధమ వర్ధంతి సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం ఉపాధ్యక్షులు ప్రముఖ వైద్యులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం , రంగస్థలం కళాకారులు అధ్యక్షులు పుతుంబాక కృష్ణప్రసాద్,ఆర్యవైశ్య ప్రముఖులు ఇరుకుళ్ళ లక్ష్మీ నరసింహారావు, కపిలవాయి జగన్ మోహన్ రావు, రంగా అప్పారావు, టిఆర్ఎస్ నాయకులు ప్రముఖ వైద్యులు కోటా రాంబాబు,చిత్తారు నాగేశ్వరావు, రావురి శ్రీనివాసరావు, బిక్కి ప్రసాదు, బోయపాటి వెంకటేశ్వరావు కరివేద సుధాకర్, మాదవరపు నాగేశ్వరరావు రిటైర్డ్ ఎంపీడీవో, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు స్నేహ ప్రజా పాలన విలేఖరి పసుపులేటినాగేంద్రశ్రీనివాసరావు వైఎస్ఆర్సిపి,మస్తాన్ పాష, మాజీ శివాలయం చైర్మన్ సేవ్వా సమితి ఉపాధ్యక్షులు శ్రీనివాస రావు గురునాథం చిత్రపటానికి ఆజాద్ రోడ్డు వారి స్వగృహం నందు పూలతో ఘనమైన నివాళులు అర్పించినారు

# నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ధర్మపురి పయనం

***సాహిత్యప్రచురణలు:***

ఎమెస్కోవారు ఆరుద్ర రాసిన ఆంధ్రుల సాహిత్య చరిత్ర సిరీస్‌ను వెలువరించారు. చక్కని క్లాత్ బైండింగ్‌తో ఐదు రూపాయలకే ఇచ్చేవారు. అవికూడా నాలుగు కాపీలు చొప్పున తెప్పించేవాడిని. సంగనభట్ల నరసయ్య, జయధీర్ తిరుమలరావు తదితరులు తీసుకుంటుండేవారు. ఆనాడు ఐదు రూపాయలున్న సంపుటి ఇప్పుడు వంద రెట్లు ధర పెరిగిందనుకుంటాను.

యువభారతి సంస్థవాళ్లు ప్రాచీన సాహిత్యంమీద నెలనెలా ప్రసంగాలు పెట్టించేవారు. వాటిని పుస్తకాలుగా అచ్చువేసేవారు. ప్రచురణ పూర్వ విరాళం పేరుతో వాటిని చాలా తక్కువ ధరకు అందించేవారు. డీఓఎల్, బీఓఎల్ చదివేవారికి అవి ఎంతో ఉపయోగకరంగా ఉండేవి.

ఇప్పుడు కాచిగూడ చౌరస్తా ఆర్యసమాజ్ మందిర్ ఎదురు సందిలో నవోదయ బుక్‌షాపు ఉన్నచోట మాధవి బుక్ సెంటర్ అనే షాపు ఉండేది. డీఓఎల్, బీఓఎల్ విద్యార్థులకు, అధ్యాపకులకు ప్రాచీన సాహిత్యాన్ని, ఆధునిక సాహిత్యాన్ని చదివేవారికి మాధవి బుక్ సెంటర్ ఒక కేంద్రం.

డీఓఎల్‌లో భాగంగా డీఓఎల్ పాఠ్య పుస్తకాల్లో అలంకార శాస్త్రాలు పరిచయమయ్యాయి. సూర్యనారాయణ శాస్త్రిగారి 'కావ్యాలంకార సంగ్రహం', చలమచర్ల రంగాచార్యులగారి 'ప్రతాపరుద్ర యశోభూషణం' అనే అలంకార శాస్త్రాలు బాగా ప్రభావితం వేశాయి. తరువాత కాలంలో సోవియట్ యూనియన్, యూరప్, గ్రీకు, అమెరికా దేశాలకు చెందిన ఈస్తటిక్స్ అలంకార శాస్త్రాలను చదవడానికి ఇవి ఎంతో ఉపయోగపడ్డాయి. వాటికి వీటికి మధ్యన తులనాత్మక అధ్యయనం చేస్తూ, 'కథలబడి', 'కథాసాహిత్యాల అలంకార శాస్త్రం', 'కథా రచనకు కథకుడి పాఠాలు' వంటి పుస్తకాలు వందలాది వ్యాసాలు రాయడానికి ఎంతో ఉపయోగపడ్డాయి.

డీఓఎల్‌లో 'కుమారసభవం', పాండురంగ మహత్యంలోని నిగమశర్మ అతని అక్క వంటి పాఠాలు ఉండేవి.

డీఓఎల్ పాసైతే ఉద్యోగం గ్యారంటీ కానీ, మేం పాసయ్యేసరికి డీఓఎల్‌తో కాకుండా, బీఓఎల్ చదివినవారికి ప్రాధాన్యత పెరిగింది. మేం బీఓఎల్‌కు వచ్చేసరికి పండిట్ ట్రైనింగ్ చేసినవారికే ఉద్యోగం అనే ప్రాధాన్యత పెరిగింది.

డీఓఎల్ పాసయ్యాక ఉద్యోగాల వేటలో పడ్డాము. పంచాయితీ సమితి అని పూర్వం ఉండేవి. బ్లాక్ డెవలప్‌మెంట్ అని పిలిచేవాళ్ళు. తర్వాత వాటిని మండలాభివృద్ధి కేంద్రం అని మార్చారు. ఈ పంచాయితీ సమితులల్లో కొన్ని తెలుగు పండిట్ పోస్టులు ఉంటే ఇంటర్వ్యూకు వెళ్లడం, రావడం జరుగుతూ వచ్చింది.

* * *

***ఆర్టిస్ట్ ఆగాచార్య - కవుల పాట్లు:***

పి. ఆగాచార్య ఆంధ్రప్రభ, ఆంధ్రపత్రిక, ఆంధ్రజ్యోతి వంటి సచిత్ర వార పత్రికలకు బొమ్మలు వేస్తుండేవాడు. అవి పంపించిన రెండు నెలల్లో అచ్చవుతుండేవి. మేము ఎన్ని కవితలు పంపినా అచ్చయ్యేవి కావు. అప్పుడే దిగంబర కవిత్వం పరిచయంలోకి వచ్చింది. దిగంబర కవిత్వం పద్ధతిలో పత్రికలను, సీనియర్ రచయితలను విమర్శిస్తూ అనేక కవితలు రాశాను. జయధీర్ తిరుమలరావు నాకన్నా ఒక సంవత్సరం చిన్నవాడైనప్పటికీ, వరంగల్‌లో ఉండడం, చదువుకునే అవకాశాలు ఉండడం వల్ల వరంగల్ నుండి ధర్మపురికి లెక్చరర్‌గా వచ్చాడు. ఆరు నెలలకు వచ్చినా, యేడాదికొకసారి జీతం వచ్చినా, కాళీగా ఉండి చేసేది ఏమిటి అని అనుకొని లెక్చరర్లుగా ధర్మపురిలో ఉండిపోయారు. అలా అభివృద్ధి చెందిన ప్రాంతాల నుండి అభివృద్ధి చెందాల్సిన ప్రాంతాల అవకాశాలు ఆక్రమించడం అనేది ధర్మపురిలో కూడా గమనించవచ్చు. జగిత్యాల తదితర ప్రాంతాలనుండి వచ్చి ఉద్యోగ ఉపాధి అవకాశాలను ఎలా అందిపుచ్చుకున్నారో ఇంతకుముందే వివరించాను.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## రెడ్డిలకే పరిపాలించే సామర్థ్యం ఉందన్న రేవంత్ వ్యాఖ్యలు అర్థరహితం...




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ): రెడ్డిలకే పరిపాలించే సామర్థ్యం ఉందన్న రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు అర్థరహితం అన్నారు డాక్టర్ వినయ్ కుమార్. ఈ సందర్భంగా సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ గతంలో ఉమ్మడి రాష్ట్రంలో 16 మంది ముఖ్యమంత్రులకు గాను పది మంది రెడ్డి లేనని ఐనా రాష్ట్రం ఎక్కడ అభివృద్ధి చెందిందన్నారు. కాంగ్రెస్ లోని గత ముఖ్యమంత్రులు ఒక్క వై ఎస్ ఆర్ మినహాయిస్తే అందరూ సీల్డ్ కవర్ ముఖ్యమంత్రులే అన్నారు.వారిలో 80శాతం రాయలసీమ వారేనని, హైదరాబాద్ లో వారి ఆస్తులు పెంచుకోవడానికి, కాపాడుకోవడానికి తప్ప కనీసం రాయలసీమ కు కూడా చేసిందేమి లేదన్నారు. ఈ రెడ్డి ముఖ్యమంత్రుల వల్ల బలహీన వర్గాల వారికి ఎటువంటి న్యాయం జరగలేదన్నారు.తాను పాలించడానికి, తన రెడ్డి సామాజిక వర్గం పాలించడానికే రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రాయలసీమ రెడ్లు ముఖ్యమంత్రులుగా ఉన్నారని, బడుగు, బలహీన వర్గాలు, బీసీ, ఎస్ సి, ఎస్ టి, మైనార్టీ ల వల్లనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కూడా బీసీలకు ప్రాముఖ్యత ఇవ్వలేదన్నారు. హుజురాబాద్ లో బీసీ నే గెలిచాడ న్నారు. గ్రామాల్లో అధిక శాతం భూ ఆక్రమణల కేసులు వారి సామాజిక వర్గాలపైనే అన్నారు.త్వరలో బలహీన వర్గాల కొరకు పార్టీ ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో ఆయన తో పాటు పలువురు బీసీ నాయకులు పాల్గొన్నారు.

## రైతులను ఆదుకున్న ఘనత కాంగ్రెస్ దే

**ఆత్కూర్ రచ్చబండ కార్యక్రమంలో కిషోర్**



మధిర రూరల్ మే 30 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో సోమవారం నాడురైతులకు అండగా నిలిచిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన రైతు డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మరియు సీఎల్పీ నేత మధిర శాసనసభ్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని ఆత్కూర్ గ్రామంలో రైతు రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తామన్నారు. ఇందిరమ్మ రైతు భరోసా పథకం, భూమి ఉన్న రైతులతో పాటు కౌలు రైతులకు కూడా ఏడాదికి ఎకరాకు 15000 రూపాయలు, భూమిలేని ఉపాధి హామీ కూలీలకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామని ఆయన తెలిపారు. అన్ని పంటలకు గిట్టుబాటు ధరతో కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తామని ఆర్ పేర్కొన్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం వ్యవసాయానికి అనుసంధానం చేయడంతో పాటు ధరణి పోర్టల్ రద్దుచేసి దాని స్థానంలో అందరి భూములకు రక్షణ కల్పించేలా సరికొత్త రెవిన్యూ వ్యవస్థ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు అద్దంకి రవి మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చి రామయ్య పట్టణ బిసి సెల్ అధ్యక్షులు బిట్రా ఉద్దండు మాజీ సర్పంచ్ కర్నాటిరామారావు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లె పోగు సత్యానందం కంచె పోగు మరియమ్మ ఖమ్మంపాటి వీరయ్య కంచి పోగు లాజరు కంటిపూడి పుల్లయ్య నల్లపు భాస్కర్ రావు డాలు పుల్లయ్య యంగల వీరయ్య దూదేకుల కాశయ్య పల్లె పోగు లక్ష్మయ్య బొల్లె పోగు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లపోతు గురునాథం కి నివాళులు అర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



మధిర మే 30 ప్రజా పాలన ప్రతినిధి ఆదివారం నాడుమధిర పట్టణం లో అందరికీ సుపరిచితులు ప్రముఖ వ్యాపారవేత్త లిపల్లపోతు గురునాథంలి ప్రథమ వర్ధంతి సందర్భంగా మధిర మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు పల్లపోతు గురునాథం చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లిరంగా హనుమంతరావులి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లిమిర్యాల వెంకటరమణ గుప్తాలి మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు లిదారా బాలరాజులి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లిమిర్యాల కాశీ విశ్వేశ్వర రావులి మండల సేవాదళ్ అధ్యక్షుడు లిఅదురీ శ్రీనులి పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు లిషేక్ జహంగీర్‌లి బిసి సెల్ అధ్యక్షులు లిబిట్ర ఉద్దండయ్య,లి కాంగ్రెస్ నాయకులు లితలుపులవెంకటేశ్వర్లు,బండారినరసింహారావు,డేవిడ్, రామారావు,మైలవరపు చక్రి, జమిల్ పాషాలి మొదలగు వారు పాల్గొన్నారు

## మన బస్తీ మన బడి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్



జగిత్యాల, మే 30 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ 8వ వార్డ్ బుడగ జంగాల కాలనీ లో 11 లక్షలతో, గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో 30లక్షలతో, ఉస్మాన్ పుర ఫోర్ట్ ఉర్దూ మీడియం పాఠశాలలో 16 లక్షలతో, టి ఆర్ నగర్ 47వ వార్డ్ లో ఉర్దూ మీడియం స్కూల్ లో 20 లక్షలతో మన బస్తీ మన బడి కార్యక్రమంలో పాల్గొనీ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్రశేఖర్ గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్ శంకుస్థాపనలు చేసినారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ లు వనరాసి మల్లవ్వ తిరుమలయ్యా, బాలే లత శంకర్, ఫర్వీన్ సుల్తానా మన్సూర్, కో ఆప్షన్ అనీస్ ఖుతేజ, ఎంఈఓ గాయత్రి, ఈఈఎ. హెచ్ ఖాన్, ఎస్ఎంసి ఛైర్మెన్ లు నస్రీన్ భేగమ్, రజిత, పర్వీన్, కనక లక్ష్మి,పట్టణ పార్టీ మైనార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ మూజాహిధ్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు దుమాల రాజ్ కుమార్, యూత్ ప్రధాన కార్యదర్శి శరత్ రావు, పార్టీ కమిటీ అధ్యక్షులు లవంగ రాజేందర్, కౌన్సిలర్ లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయలు అందజేసిన ఎమ్మెల్యే మంచి రెడ్డి కిషన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మే 30 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండలం తిప్పాయిగూడ గ్రామానికి చెందిన పోలమోని సత్తయ్య అనారోగ్యంతో హైదరాబాద్ లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి ని సంప్రదించగా, ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయనిది నుండి 1లక్ష రూపాయల %యూజ% ని మంజూరు చేయించి ఈ రోజు తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ఎంపీటీసీ చీరాల రమేష్, ఎంపిటిసి సుకన్య, సర్పంచ్ శివ రాల పాండు, మాజీ సర్పంచ్ వీరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు చిరంజీవి.

## ఘనంగా సిఐటియు 52వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




మంచిర్యాల టౌన్, మే 30, ప్రజాపాలన : మంచిర్యాల జిల్లా కేంద్రంలో సోమవారం రోజున సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు, ప్రభుత్వ ఆసుపత్రి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట సిఐటియు 52వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆసుపత్రి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చిప్పకుర్తి కుమార్ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దుంపల రంజిత్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా నేడు కార్మిక రంగం అనేక ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ, కార్మిక హక్కులకై పోరాడుతూ, సామాజిక సమస్యల పైన ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ముందుకు నడిపిస్తున్న ఏకైక కార్మిక సంఘం సిఐటియు అని అన్నారు.సమాన పనికి సమాన వేతనం అమలు పరిచేందుకు, పోరాటాలకు సిద్ధం కావాలని కార్మికులందరికీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, సుమలత, నరేష్, దుర్గయ్య, క్రాంతి, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## స్మశానవాటికలో ఎల్ఐసి సహకారంతో చేతిపంపు ప్రారంభోత్సవం



బోనకల్, మే 30 ప్రజాపాలన ప్రతినిధి: మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామపంచాయతీ ఎస్సి స్మశానవాటికలో ఎల్ఐసి వారి సహకారంతో, సుమారు యాభై వేల రూపాయల ఖర్చుతో చేతిపంపు ప్రారంభించారు. ఎన్నో సంవత్సరాల నుండి కాలనీవాసులు స్మశాన వాటిక లోని నీళ్ల కోసం ఇబ్బంది పడుతూ ఉంటే ఎల్ఐసి వారు గమనించి స్మశాన వాటిక లోని బోరును మంజూరు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గుడ్డురీ ఉమా, పంచాయతీ సెక్రెటరీ శివుడు, ఫాదర్ ప్రేమ్ కుమార్, పాస్టర్ రాజు, గ్రామ పెద్దలు రాధాకృష్ణ, వెంకట నరసయ్య, సురేష్ , వెంకటేశ్వర్లు, సీత రాములు, బ్రహ్మం, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు



రాయికల్, మే 30 (ప్రజాపాలన ప్రతినిధి): రాయికల్ పట్టణంలోని పెద్ద చెరువు కట్టను ఒక కోటి 50లక్షలరూపాయలతో నిర్మిస్తున్న మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి పనులను మున్సిపల్ చైర్మన్ మోర హనుమాన్లు పర్యవేక్షించారు. అనంతరం కాంట్రాక్టర్ తో చరవాణి ద్వారా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. మున్సిపల్ చైర్మన్ వెంట కౌన్సిలర్లు తుర్గ శ్రీధర్, మహేష్, టిఆర్ఎస్ మండల యూత్ ప్రెసిడెంట్ ఎలిగేటి అనిల్ పాల్గొన్నారు.

## మోటారు సైకిల్ వాహన మెకానిక్ చార్జీలు పెరుగుదల

మండల మోటారు సైకిల్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలిన మదు



జన్నారం రూరల్, మే 30, ప్రజాపాలన: మంచిర్యాల జిల్లా జన్నారం మండల మోటారు సైకిల్ వాహన వినియోగదారులకు మెకానిక్ చార్జీలు పెంచడం జరిగిందని మండల మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు బాలిన మదు అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన స్థానిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సామాన్య ప్రజలపై పెంచిన నిత్యావసర వస్తువుల దరలు జీఎస్టీ కలుపుకొని వాటికి అనుగుణంగా మెకానిక్ చార్జీలు పెంచడం జరిగిందని ఇట్టి విషయాన్ని మోటారు సైకిల్ వాహన వినియోగదారులు అర్దం చేసుకొని సహకరించగలరని అయన కోరారు, ఈ సమావేశంలో జన్నారం మండల మోటారు సైకిల్ అసోసియేషన్ అద్యక్షులు బాలిన మధు, జన్నారం మండల టూ వీలర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.



# జాన్వీ కపూర్ ను ఓ పట్టానా వదిలేలా లేరే!



ఇప్పుడు తెలుగులో ఏ హీరో .. ఏ దర్శకుడితో సినిమాను మొదలెట్టినా హీరోయిన్ గా జాన్వీ కపూర్ పేరే వినిపిస్తోంది. అలాగని చెప్పేసి బాలీవుడ్ లో ఆమె భారీ సక్సెస్ లు ఇస్తూ మార్కెట్ ను ఒక ఊపు ఊపేస్తుందా అంటే అదీ లేదు. ఆమె ఎక్కడో ఒక చోట చిట్టి పొట్టి నిక్కర్లతో మెరవడం .. ఆ ఫొటోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేయడమే ఎక్కువ. చేతిలో భారీ ప్రాజెక్టులు .. హ్యాండ్ బ్యాగులో హిట్లు లేకపోయినా శ్రీదేవి కూతురుగా ఆమెకి కావలసినంత పాప్యులారిటీ అయితే ఉంది .. యూత్ లో అనుకున్నదానికంటే ఎక్కువ ఫాలోయింగే ఉంది. ఇక జాన్వీ కపూర్ తమ సినిమా ద్వారా టాలీవుడ్ కి పరిచయం కావలనే ఉద్దేశం .. ఉత్సాహం ఇక్కడి మేకర్స్ కి నిండుగా .. మెండుగా ఉన్నాయి. అందువలన స్టార్ హీరోలతో ప్రాజెక్టు మొదలుపెట్టడమే మొదలు హీరోయిన్ గా ముందుగా జాన్వీ కపూర్ పేరును పరిశీలిస్తున్నారు. అంతకుముందు మహేశ్ బాబు .. చరణ్ .. రీసెంట్ గా విజయ్ దేవరకొండ సరసన కూడా జాన్వీ కపూర్ చేయనున్నట్టుగా వార్తలు వచ్చాయి. మన శ్రీదేవి కూతురు మన తెలుగులో చేస్తుందని అభిమానులు ఆశపడ్డారు. కానీ ఆ వార్తలన్నీ ప్రచారాలుగానే మిగిలిపోయాయి. ఆ ప్రచారాల దగ్గరే అభిమానుల ఆశలన్నీ ఆగిపోయాయి. ఇక ఇప్పుడు ఎన్టీఆర్ – కొరటాల కాంబినేషన్ సినిమాకి సంబంధించి జాన్వీ కపూర్ పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. 'భరత్ అనే నేను' సినిమాతో కియారాను టాలీవుడ్ కి పరిచయం చేసిన కొరటాల ఈ ప్రాజెక్టుకి కూడా ఆమెనే తీసుకోవాలనే ప్రయత్నాలు చేస్తున్నట్టుగా వార్తలు వచ్చాయి. ఆ తరువాత అలీయా .. రష్మిక పేర్లు తెరపైకి వచ్చాయి. కానీ జాన్వీ కపూర్ తో కొరటాల సంప్రదింపులు జరుపుతున్నట్టుగా బలమైన టాక్ వినిపిస్తోంది. ఆల్రెడీ ఆమెను ఒప్పించేయడం జరిగిపోయిందని అంటున్నారు. మంచి కథ .. పాత్ర దొరికితే తెలుగు సినిమాలు చేయడానికి జాన్వీ రెడీగా ఉందని కొంతకాలంగా బోనీ కపూర్ చెబుతూ వస్తున్నారు. తెలుగు సినిమాలంటే తనకి చాలా ఇష్టమని జాన్వీ చెబుతూ వస్తోంది. కానీ తెలుగులో ఏ ఒక్క ప్రాజెక్టును ఓకే చేయడం లేదు. మరి ఈ సారైనా ఆమె ఓకే చెప్పిందనే వార్తలో ఎంతవరకూ వాస్తవముందనేది చూడాలి. మొత్తానికి ఏదో ఒక తెలుగు సినిమా ఒప్పుకునేంత వరకూ పుకారిస్టులు ఆమెను వదిలేలా లేరు. కల్యాణ్ రామ్ .. మిక్కిలినేని సుధాకర్ నిర్మిస్తున్న ఈ సినిమా త్వరలో సెట్స్ పైకి వెళ్లనుంది.

# మహేష్ బాబు సో క్యూట్ అంటూ బిస్కెట్ వేసింది!

శ్రద్ధా దాస్ పరిచయం అవసరం లేదు. టాలీవుడ్ లో దశాబ్ధం పైగా కెరీర్ ని రన్ చేసిన యువనాయిక. వరుణ్ సందేశ్ సహా పలువురు యువహీరోల సరసన నటించిన ఈ బ్యూటీ మొగుడు చిత్రంలో గోపిచంద్ సరసన నటించింది. ఇంతకుముందు ప్రవీణ్ సత్తారు గుంటూరోడు చిత్రంలో వేడిగా అందాలు ఆరబోసింది. రాజశేఖర్ గరుడవేగ లోనూ శ్రద్ధా కనిపించింది. ప్రస్తుతం జబర్ధస్త్ 2 సీజన్ లో శ్రద్ధా దాస్ హొయలు హాట్ టాపిక్ గా మారాయి. ఇంతకుముందు ఈ భామ ఎక్స్ ట్రా జబర్ధస్త్ రెండో ఎపిసోడ్ ట్రైలర్ లో నవ్వులు విరజిమ్ముతూ ఎంతో యాక్టివ్ గా కనిపించింది. ఈ శుక్రవారం స్పెషల్ అంటూ మొన్ననే ఈటీవీలో స్ట్రీమింగ్ చేసారు. ఎక్స్ ట్రా జబర్ధస్త్ 2 లో రాజశేఖర్ తో కలిసి అతడి తాజా మూవీ శేఖర్ ప్రమోషన్ ని చేసింది. సీనియర్ హీరోతో వేదికపై స్టెప్పులు కలిపింది. అదంతా అటుంచితే శ్రద్ధా ఇటీవల నిరంతరం సోషల్ మీడియాల్లో రకరకాల గ్లామరస్ ఫోటోలు వీడియోలను షేర్ చేస్తోంది. తాజాగా బ్లాక్ శారీలో శ్రద్ధా తన హొయల్ని ప్రదర్శించిన ఓ వీడియో అంతర్జాలంలో వైరల్ గా మారింది. సర్కార్ వారి పాట నుంచి కళావతి సాంగ్ కి అభినయిస్తూ మహేష్ సో క్యూట్ అంటూ తన కాంప్లిమెంట్ కూడా ఇచ్చింది. అయితే అలా బ్యాక్ చూపించి అరనవ్వు నవ్వేస్తూ శ్రద్ధా చాలా నే హొయలు పోయినా అంతగా క్లిక్ కాలేదు. ఆ పాటకు తన ఎక్స్ ప్రెషన్స్ కి అస్సలు సింక్ కాలేదు. కళావతి తనకు ఎంత ఫేవరెట్ సాంగ్ అయినా కానీ జాగ్రత్తలు తీసుకోవాల్సింది అంటూ ఆడియెన్ అడ్వయిజ్ లు ఇస్తున్నారు. అయినా మహేష్ బాబు సో క్యూట్ అని శ్రద్ధానే చెప్పాలా? ప్రపంచవ్యాప్తంగా మహేష్ కి ఉన్న ఫాలోవర్స్ లో గాళ్స్ గ్యాంగ్స్ ఎప్పుడో డిక్లేర్ చేసాయన్నది శ్రద్ధాకు తెలిసిందే కదా!

# ఎన్టీఆర్ బియర్డ్ ఇంకొన్ని సంవత్సరాలు తప్పదా?



యంగ్ ఎన్టీఆర్ ఆర్ఆర్ఆర్ విజయంతో పాన్ ఇండియా స్టార్ గా అవతరించారు. నటుడిగా అతన్ని ఉన్నత స్థాయికి చేరుకున్నారు. ఇందులో ఎన్టీఆర్ లుక్ ఆద్యంతం కొత్త ఫీల్ ని అందించింది. రామ్ పాత్రకు పోటీగా లేనప్పటికీ భీమ్ పాత్రం మాత్రం ప్రత్యేకమైనదే. ఇందులో తారక్ బీయర్డ్ లుక్ లో గత సినిమాలకంటే భిన్నంగా హైలైట్ అయింది. మరి తారక్ ఇంకా ఆ లుక్ ని అలాగే మెయింటెన్ చేస్తున్నారా? అంటే అవుననే తెలుస్తోంది. ఇటీవలే రిలీజ్ అయిన ఓ కొత్త పిక్ లో తారక్ బీయర్డ్ తో కనిపించారు. దీంతో తారక్ తదుపరి చిత్రాల్లో కూడా పాత్ర అవసరం మేరకు గడ్డంతో కనిపించనున్నారని టాక్ వినిపిస్తుంది. ప్రస్తుతం కొరటాల శివ దర్శకత్వంలో తన 30వ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఫస్ట్ లుక్ మోషన్ పోస్టర్ తోనే భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ అని క్లారిటీ వచ్చేసింది. పోస్టర్ లో మాస్ ప్రకంపనలు స్పష్టంగా గమనించవచ్చు. దీంతో తారక్ లుక్ సైతం రగ్గడ్ గా..మాసీవ్ గా ఉంటుందని అంచనాలు మొదలయ్యాయి. కొరటాల హీరోని ఎంత సాఫ్ట్ గా చూపించగలరా..సీన్ డిమాండ్ చేస్తే హీరోనే అంతకు మించి మాస్ యాంగిల్ లో ఎలివేట్ చేయగల దిట్ట. తారక్ 30లో అలాంటి అంశాలకు కొదవలేదని ఇన్ సైడ్ టాక్ వినిపిస్తుంది. పాత్ర అవసరం మేర బియర్డ్ తప్పనిసరి తెలుస్తోంది. ఇక తారక్ 31వ చిత్రంలో బియర్డ్ తప్పని సరి అని సోర్సెస్ చెబుతున్నాయి. 'కేజీఎఫ్' ఫేం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తారక్ 31వ చిత్రం లాక్ అయిన సంగతి తెలిసిందే. ప్రశాంత్ హీరోలు తప్పని సరిగా గడ్డం లుక్ లో కనిపించాల్సిందే. ఇప్పటివరకూ ఆయన తెరకెక్కించిన మూడు చిత్రాల్లో హీరోలకు గుబురు గడ్డం తప్పనిసరి అయింది. కేజీఎఫ్ రెండు భాగాల్లో యశ్ గుబురు గడ్డం లుక్ లోనే కనిపిస్తారు. ఆ పాత్రకి గడ్డం కీలకం కాబట్టి తప్పలేదు. ప్రస్తుతం ప్రభాస్ హీరోగా తెరకెక్కిస్తున్న 'సలార్' చిత్రంలో నూ హీరో గడ్డంతో కనిపించనున్నారు. ఆలెక్కన యంగ్ టైగర్ 31 వ చిత్రంలోనూ గుంగురు జుట్టు..గుబురు గడ్డం లుక్ లో కనిపిస్తారని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో లుక్ పరంగా తారక్ 30..31వ చిత్రాల్లో పెద్ద గా వేరియేషన్స్ ఉండక పోవచ్చు అని ప్రచారం సాగుతుంది. అదే నిజమైతే తారక్ మరో రెండేళ్ల పాటు గడ్డం పెంచక తప్పదు. షేవ్ చేయాలంటే? దర్శకుల అనుమతి తప్పనిసరి కావొచ్చు.

# అనుపమ ఏడేళ్లుగా అవే తలపుల్లో!



అనుపమ పరమేశ్వరన్.. పేరు వినగానే సో క్యూట్ లవ్ లీ బ్యూటీ అంటూ కితాబిచ్చేస్తుంది తెలుగు యూత్. అంతగా మన లోగిళ్లలో ప్రేమాభిమానాలు సంపాదించుకుంది ఈ మల్లూ బ్యూటీ. ఈ భామ నటించిన తొలి చిత్రం 'ప్రేమమ్' 7 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కొన్ని ఫోటోలను షేర్ చేసింది. రొమాంటిక్ డ్రామా కథాంశంతో తెరకెక్కిన 'ప్రేమమ్' 29 మే 2015న థియేటర్లలో విడుదలైంది. తన తొలి చిత్రం 7 సంవత్సరాల జ్ఞాపకార్థం అనుపమ పరమేశ్వరన్ ఇన్ స్టాలో భావోద్వేగ పోస్ట్ ను షేర్ చేసింది. రొమాంటిక్ డ్రామా ప్రేమమ్ నుండి కొన్ని ఫోటోలను పోస్ట్ చేసింది. దీనికి "7 సంవత్సరాల ప్రేమమ్" అని క్యాప్షన్ ఇచ్చింది. అల్ఫోన్స్ పుత్రేన్ రచన – దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నివిన్ పౌళి –సాయి పల్లవి ప్రధాన పాత్రలలో నటించారు. అనుపమ పాత్ర ఆసక్తికరం. ఈ ప్రాజెక్ట్ లో మడోన్నా సెబాస్టియన్– శబరీష్ వర్మ– కృష్ణ శంకర్– అనంత్ నాగ్– సిజు విల్సన్ తదితరులు ఇతర పాత్రల్లో నటించారు. ప్రేమమ్ బాక్సాఫీస్ వద్ద బంపర్ హిట్ సాధించడమే గాక ఎన్నో ప్రశంసలు అందుకుంది. ఈ చిత్రం జార్జ్ అతని స్నేహితుల బాల్యం నుండి యుక్తవయస్సు వరకు వారి జీవితాలకు సంబంధించిన కథ. అతని మొదటి ప్రేమ చాలా విఫలమైనప్పుడు.. కాలేజీ లెక్చరర్ అయిన మలార్ తో ప్రేమలో పడినప్పుడు. అతని శృంగార ప్రయాణం అతన్ని అనేక దశలలోకి మలుపులు తిప్పుతుంది. ఈ ప్రాసెస్ అతని జీవిత లక్ష్యాన్ని కనుగొనడంలో అతనికి సహాయం చేస్తుంది. ప్రేమమ్ తర్వాత అడపాదడపా బ్లాక్ బస్టర్లలో నటించినా కానీ తనకు ఎప్పటికీ మర్చిపోలేనంత గొప్ప అనుభూతులను మిగిల్చిన ఏకైక చిత్రం ప్రేమమ్. అందుకే అనుపమ ఏడేళ్ల తర్వాత ఎంతో ఉద్వేగానికి లోనవుతోంది. అనుపమ పరమేశ్వరన్ తదుపరి రొమాంటిక్ డ్రామా '18 పేజీస్' పై భారీ అంచనాలున్నాయి. ఇందులో నిఖిల్ సరసన కనిపించనుంది. ఈ చిత్రం ఈ ఏడాది ఫిబ్రవరి 18న విడుదల కావాల్సి ఉండగా %జూఎ×ణ%–19 మహమ్మారి కారణంగా ఆలస్యమైంది. తాజాగా ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించాల్సి ఉంది. బన్నీ వాస్ %+ూ% 2 పిక్చర్స్ – సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. 18 పేజీస్ కు సుకుమార్ స్క్రిప్ట్ రాశారు. ఈ చిత్రానికి సంగీతదర్శకుడు గోపి సుందర్ స్వరాలు సమకుర్చారు. 'కార్తికేయ 2'లో నిఖిల్ తో కలిసి అనుపమ పరమేశ్వరన్ స్క్రీన్ షేర్ చేసుకుంటోంది. మిస్టరీ థ్రిల్లర్ ని చందూ మొండేటి తెరకెక్కిస్తున్నారు. తాజా సీక్వెల్ లో స్వాతి రెడ్డి– రావు రమేష్– తనికెళ్ల భరణి కూడా కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# 'ఎఫ్-3'కి ముందుంది అగ్ని పరీక్షేనా?




'ఎఫ్ –3' ఈ శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. పాత టిక్కెట్ ధరలతోనే రెండు రాష్ట్రాల్లో సినిమా రిలీజ్ అయింది. ప్రేక్షకులపై ప్రేమతోనో..మరో కారణంతోనో తెలియదుగానీ..రాజుగారు తక్కువ టిక్కెట్ ధరకే ఎఫ్ –3తో ఎంటర్ టైన్ మెంట్ అందించాలని డిసైడ్ అలాగే వచ్చేసారు. సినిమాకి మౌత్ టాక్ బాగానే ఉంది. రివ్యూలు బాగానే వచ్చాయి. 'ఎఫ్ –2' సక్సెస్ ఫుల్ ఫ్రాంచైజీ నేపథ్యంలో 'ఎఫ్-3'కి భారీగానే ఓపెనింగ్స్ వచ్చాయి. మొదటి..రెండవ రోజు థియేటర్ ఆక్యుపెన్సీ బాగానే ఉంది. ఆదివారం కూడా స్థిరంగానే వసూళ్లు రాబట్టే అవకాశం ఉంది. తొలి రోజు 9 కోట్లు షేర్..మలి రోజు 8.5 కోట్ల షేర్ తో రెండు రోజుల షేర్ బాక్సాఫీస్ వద్ద జోరు బాగానే ఉందనిపించింది. ఆదివారం కూడా అదే స్థాయిలో షేర్ ఉండే అవకాశం ఉంటుందనడంలో సందేహం లేదు. మొత్తంగా వీకెండ్ షేర్ 25 కోట్లు దాకా ఉండే అవకాశం ఉందని తెలుస్తుంది. అయితే ఈ జోరు సరిపోదు. 'ఎఫ్ –3' వేగం పెంచాల్సిన అవసరం ఎంతైన ఉందన్నది ట్రేడ్ మాట. ఈ సినిమా థియేట్రికల్ బిజినెస్ 80 కోట్ల వరకూ జరిగింది. బయ్యర్లు లాభ పడాలంటే లాంగ్ రన్ తప్పని సరి. అంటే ఇప్పుడు వచ్చిన వసూళ్లకి ఇంకా రెండు రెట్లు షేర్ రాబట్టాలి. అప్పుడే బయ్యర్లు సేఫ్ జోన్ లో కి వెళ్లినట్టు. అది జరగాలంటే ఎఫ్ –3 మూడవ వారం వరకూ యధావిధిగా ఇదే రేంజ్ వసూళ్లతో ముందుకు వెళ్లగలగాలి. మరి ఈ సినిమాకి అంత సత్తా ఉందా? అంటే చెప్పలేని పరిస్థితి ఉంది. ఇది పూర్తిగా ఫ్యామిలీ ఎంటర్ టైనర్. వినోద ప్రియులు–ఫ్యామిలీ ఆడియన్స్ ని మాత్రమే ఎంటర్ టైన్ చేస్తుంది. ఓ సెక్షన్ ఆడియన్స్ ఇలాంటి సినిమాలకు దూరంగా ఉంటారు. మల్టీప్లెక్స్ ల్లో వర్కౌట్ అయ్యే పరిస్థితి లేదు. ఇలాంటి సినిమాలకి బీసీ సెంటర్లే కీలకం. రాజుగారు టార్గెట్ కూడా వాళ్లే. అయితే మరో మూడు వారాల పాటు ఇదే రకమైన ఆక్యుపెన్సీ ఉంటుందా? అన్నదే సందేహం. దీనికి తోడు వచ్చే వారం 'మేజర్'..'విక్రమ్' సినిమాలు రిలీజ్ అవుతున్నాయి. వాటి రాకకు కొన్ని థియేటర్లు 'ఎఫ్ –3' క్లియర్ చేయాల్సి ఉంది. అది జరిగితే వసూళ్ల పై ప్రభావం పడుతుంది. మరి ఇలాంటి పోటీని తట్టుకుని 'ఎఫ్ –3' ఎలా ముందుకెళ్తుందన్నది చూడాలి.

# రవితేజ సినిమాలో యంగ్ హీరో నిజమేనా ?



మాస్ మహారాజా రవితేజ హీరోగా నక్కిన త్రినాధరావు దర్శకత్వంలో కామెడీ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'ధమాకా' రాబోతుంది. ఈ సినిమాకి 'డబుల్ ఇంపాక్ట్' అనేది ట్యాగ్ లైన్. అయితే, ఈ సినిమా గురించి ఒక ఇంట్రెస్టింగ్ అప్ డేట్ వినిపిస్తోంది. ఈ సినిమాలో యంగ్ హీరో రాజ్ తరుణ్ ఓ కీలక పాత్రలో కనిపిస్తాడని తెలుస్తోంది. ఈ వార్త గతంలో కూడా వినిపించింది. ఇక ఈ చిత్రంలో రవితేజ డ్యూయల్ రోల్ లో కనిపిస్తున్నాడు. రవితేజ రెండో పాత్ర కూడా చాలా కొత్తగా ఉంటుందట. కిక్ సినిమాలోని రవితేజ మళ్ళీ ఈ సినిమాలో కనిపిస్తాడట. ఈ సినిమాలో రవితేజకు జోడీగా పెళ్లిసందడి ఫేమ్ 'శ్రీలీల' నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమాలోని ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను కూడా రిలీజ్ చేశారు మేకర్స్. 'శ్రీలీల'తో రవితేజ లవ్ ట్రాక్ సినిమాలోనే వెరీ ఇంట్రెస్టింగ్ గా ఉంటుందని తెలుస్తోంది.


SNEHA CLUB — PAY BACK TO SOCIETY

## స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :

| | | | |
|---|---|---|---|
| Hyderabad | 76600 27682, 7842106355 | Tirupathi | 94400 77239 |
| Visakhapatnam | 0891-2791205, 9246663046 | Bapatla | 94403 20562 |
| | 7660027696, 7660027664 | Ponnur | 99089 91763 |
| Vijayawada | 76600 27670, 900062111 | Cherukupalli | 79958 56068 |
| | | Karlapalem | 76600 27676 |

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com


Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989